కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 18 మే 2025
సంపుటి: 15, సంచిక: 41, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## డ్రగ్స్ కట్టడిలో... హైదరాబాద్‌కు ఆరవ స్థానం

ఎక్స్ వేదికగా పోలీసులకు సీఎం రేవంత్ అభినందనలు



2



పాక్‌కు సమాచారం చేరవేస్తున్న...

## ఇంటి దొంగల అరెస్టు

2

ఏపీలో పంద్రాగస్ట్ నుండి...

# మహిళలకు ఉచిత ప్రయాణం



జపాన్‌లో రోడ్డుపై చెత్త కనబడితే ఇంటికి తీసుకెళ్ళి బుట్టలో వేస్తారు
పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి
175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు
కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియ
కర్నూలులో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన చంద్రబాబు

**కర్నూలు మే 17 (నిఘా న్యూస్)** ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ..మిగతా 2లో



వాణిజ్య రంగంలో...

# ఆడబిడ్డలు ఎదగాలి

- కార్పొరేట్లకు రుణాలు ఇస్తే దేశం విడిచి పారి పోతున్నారు
- మహిళా సంఘాలకు రుణాలు ఇస్తే వడ్డీతో సహా చెల్లిస్తున్నారు
- ఇందిరాగాంధీ ఆదర్శంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలి
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్ మే 17(నిఘా న్యూస్)** మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి ..మిగతా 2లో

# పాక్ కుట్రలపై ప్రపంచ స్థాయి ప్రచారం



విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం
ఏడుగురు ఎంపీలతో ఏడు బృందాల ఏర్పాటు
శశిథరూర్, కనిమోళి, సుప్రియా సూలెలకు చోటు

**న్యూఢిల్లీ మే 17 (నిఘా న్యూస్)** భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు. ప్రపంచదేశాలకు ..మిగతా 2లో

ఏటీఎం కార్డు తరహాలో

# రేషన్ కార్డుల పంపిణీ



మెట్రో ఛార్జీల పెంపును పరిశీలించాలని ముఖ్యమంత్రిని కోరుతాను
జీహెచ్‌ఎంసీలో హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రి సమీక్ష


2

# సీఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ

త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు
బోర్డులో భాగస్వామి కావాలని రేవంత్ అభ్యర్థన



**న్యూఢిల్లీ మే 17 (నిఘా న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు- చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు.ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు ..మిగతా 2లో



ముందు శాంతి నెలకొంటే...
ఉగ్రవాదాన్ని నిర్మూలించే

## దిశగా చర్చలు

భారత మిస్సైళ్లు తమ స్థావరాలను తాకాయని ఒప్పుకున్న పాకిస్థాన్ ప్రధాని

2

రాజకీయాలకు అతీతంగా...

## హైదరాబాద్ అభివృద్ధి

ఎన్టీఆర్ హిల్స్‌లో రిజర్వాయర్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



2

ప్రధాని మోడీతో లోకేశ్ కుటుంబం

## ఆత్మీయ భేటీ



2

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

ఉద్యోగ సంఘాల నాయకులతో భేటీలో కేటీఆర్, హరీశ్‌రావు



**హైదరాబాద్ మే 17(నిఘా న్యూస్)** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ప్రధాన ప్రతిపక్షంగా, లక్షల మంది ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుంటే చూస్తూ ఊరుకోలేమని బీఆర్ఎస్ ప్రకటించింది. ఈ మేరకు శనివారం కోకాపేటలోని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి పకడ్బందీ కార్యాచరణ రూపొందించేందుకు ..మిగతా 2లో

# ఏపీలో పంద్రాగస్ట్ నుండి...
# మహిళలకు ఉచిత ప్రయాణం

**మొదటి పేజీ తరువాయి...**

పాల్గొన్న సీఎం ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నరు. ఇంటితో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటిని సంరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును ఆరు కోట్లతో ఆదర్శ రైతు బజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.




రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియ సాగులో పండిరచిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డే ను నెల రోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడిరచారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే, వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల వెరీద కాగితం కనిపించదు. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

## పాక్ కుట్రలపై ప్రపంచ స్థాయి ప్రచారం

**మొదటి పేజీ తరువాయి...**

వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ర%ఝ%(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ-ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడిరచింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటి వారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను, దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్, పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడిరచారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో ఎక్కడ నా అవసరం ఉంటే నేను అందుబాటులో ఉంటా. జైహింద్ అని థరూర్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

## ముందు శాంతి నెలకొంటే...
## ఉగ్రవాదాన్ని నిర్మూలించే దిశగా చర్చలు

**భారత మిస్సైళ్లు మా స్థావరాలను తాకాయని ఒప్పుకున్న పాకిస్థాన్ ప్రధాని**

న్యూఢిల్లీ మే 17 (నిఘా న్యూస్) భారత్ దాడులను సమర్థంగా నిలువరించామని ఇన్నాళ్ల నుంచి డప్పు కొట్టుకుంటున్న పాకిస్థాన్ మెల్లమెల్లగా నిజాలను అంగీకరిస్తోంది. భారత బాలిస్టిక్ మిస్సైళ్లు నూర్‌ఖాన్ వాయు స్థావరాన్ని తాకినట్లు పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ఎట్టకేలకు ఒప్పుకున్నారు. పాకిస్థాన్ మాన్యుమెంట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో షహబాజ్ పాల్గొని ప్రసంగించారు. తనకు పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ రాత్రి రెండున్నర గంటలకు ఫోన్ చేసి నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన క్షిపణి దాడుల గురించి చెప్పారని షెహబాజ్ తెలిపారు. ఆ దాడులను అడ్డుకునేందుకు పాకిస్థాన్ ఎయిర్‌ఫోర్స్ తమ స్వదేశీ సాంకేతికతతో పాటు ఆధునిక చైనా రక్షణ వ్యవస్థలను వినియోగించినట్లు చెప్పారు. అయినా భారత క్షిపణులు, డ్రోన్లు కొన్ని తమ స్థావరాలను తాకాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 22 పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మే 7న పాక్‌లోని జైషే మహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్రస్థావరాలను అత్యంత కచ్చితత్వంతో భారత్ ధ్వంసం చేసింది. ఆ దాడిలో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తర్వాత భారత సైనిక, వాయు స్థావరాలపై ఎదురుదాడి చేసేందుకు పాక్ విఫల యత్నం చేసింది. ఫలితంగా భారత వాయుసేన 11 పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లపై విరుచుకుపడి విధ్వంసం సృష్టించింది. అంతకుముందు భారత్‌తో చర్చలకు తాము సిద్ధంగా ఉన్నట్లు మరోసారి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. భారత్, పాక్ చర్చలకు కూర్చొని జమ్మూ కశ్మీర్ సహా అన్ని అపరిష్కృత అంశాలను పరిష్కరించుకోవాలని ప్రతిపాదించారు. గతరాత్రి ఇస్లామాబాద్‌లోని యోమ్ ఏ తశక్కర్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇరుదేశాల మధ్య 3 యుద్ధాలు జరిగాయని, వాటివల్ల ఏమి సాధించలేక పోయామని షెహబాజ్ చెప్పారు. ప్రశాంతంగా చర్చలకు కూర్చొని అన్నింటినీ పరిష్కరించుకోవాలని ఆ పాఠం చెబుతోందన్నారు. ముందు శాంతి నెలకొంటే అప్పుడు ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో సహకరించుకోవచ్చని తెలిపారు. ఇరుదేశాల మధ్య అపరిష్కృత వివాదాస్పద అంశాలపై సమగ్ర చర్చలు జరుపుతామని పాక్ విదేశాంగ శాఖ ఇశాక్ దార్ కూడా ప్రతిపాదించారు.

**భారత్-పాక్ శాంతి చర్చలు జరుపాలి : రష్యా**

భారత్-పాకిస్థాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఆ రెండు దేశాలు పరస్పర చర్చలు జరుపాలని ఇప్పటికే అమెరికా, చైనా భారత్‌కు సూచించాయి. తాజాగా రష్యా కూడా ఆ జాబితాలో చేరింది. ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలపై భారత్, పాకిస్థాన్ ప్రత్యక్ష శాంతి ఒప్పంద చర్చలు జరపాలని ఆశిస్తున్నాం. ఈ విషయంలో ఇరుదేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాం అని రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా స్పందిస్తూ భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించింది. రెండు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. రెండు దేశాలు శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగినప్పుడు తమ మద్దతు పాక్‌కే అని తెగేసి చెప్పిన చైనా.. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మాత్రం సమర్థిస్తున్నట్లు పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది. ఇదిలావుంటే భారత్‌తో చర్చలకు పాక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే కశ్మీర్ అంశం కూడా చర్చల్లో చేర్చాలనేది తమ షరతు అని పేర్కొంది.

## రాజకీయాలకు అతీతంగా...
## హైదరాబాద్ అభివృద్ధి

హైదరాబాద్ మే17 (నిఘా న్యూస్) పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## పాక్‌కు సమాచారం చేరవేస్తున్న...
## ఇంటి దొంగల అరెస్టు

న్యూఢిల్లీ మే 17 (నిఘా న్యూస్) ఇంటిదొంగలు పట్టుబడ్డారు. గూఢచర్యం కేసులో యూట్యూబర్ అరెస్ట్ అయ్యారు. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ.. భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక మహిళా యూట్యూబర్ కూడా ఉన్నారని శనివారం వెల్లడిరచారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు. హిస్సార్ ప్రాంతం నుంచి అరెస్టయిన మహిళా యూట్యూబర్ పేరు జ్యోతి మల్హోత్రా అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదురోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు. వాట్సాప్, -టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ఎ÷%-%లాట్‌ఫామ్స్‌లో పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు ఆరోపించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు చెప్పారు. భారత్‌కు వచ్చిన తర్వాత అతడితో సంప్రదింపులు కొనసాగించింది. అహ్సన్ సూచన మేరకు ఆమె, అలీ అహ్సన్ అనే వ్యక్తిని కలుసుకుంది. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటా పడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేశానని ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడిరచారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు.కాగా.. అరెస్టయిన వారిలో పటియాలలోని ఖల్సా కళాశాలలో చదువుతోన్న దేవేంద్ర సింగ్ ధిల్లాన్ కూడా ఉన్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడని తెలుస్తోంది.

## వాణిజ్య రంగంలో...
## ఆడబిడ్డలు ఎదగాలి

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే, కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రభుత్వానికి
## చిత్తశుద్ధి లేదు

**మొదటి పేజీ తరువాయి...**

చర్చలు కొనసాగాయి. 18 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అధికారంలోకి రాకముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, డీఏ బకాయిలు, పీఆర్సీ వంటి ప్రధాన డిమాండ్లను పట్టించుకోకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కూడా సకాలంలో అందించకుండా సతాయించడం, ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తున్న ఉద్యోగులపై వివిధ రకాలుగా ఒత్తిడి తేవడం వంటి అంశాలను ఈ సందర్భంగా ఉద్యోగులు, ఇతర నాయకులు కేటీఆర్, హరీశ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎల్లవేళలా ఉద్యోగుల ఆకాంక్షలు, హక్కులపై సానుభూతితో ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షంగా, రాష్ట్ర ప్రభుత్వం లక్షల మంది ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తుంటే వారికి అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఉద్యోగుల ఆకాంక్షల సాధనకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం ఉద్యోగ సంఘాలకు నాయకత్వం వహిస్తున్న నేతలకు మద్దతుగా నిలవాలని, పార్టీలో ఉన్న ఉద్యోగ సంఘాల మాజీ నాయకులు, గతంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రిటైర్డ్ నేతలను ఈ కార్యక్రమంలో కలుపుకోవాలని పార్టీ నాయకులు సూచించారు.



## ప్రధాని మోడీతో లోకేశ్ కుటుంబం
## ఆత్మీయ భేటీ

న్యూఢిల్లీ మే 17 (నిఘా న్యూస్) ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ మంత్రి నారా లోకేష్ ఫ్యామిలీ భేటీ- అయింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ భేటీ జరిగింది. శనివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ ప్రధానిని కలిశారు. అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమం సందర్భంలో కుటుంబ సమేతంగా వచ్చి తనను కలవాలని నారా లోకేష్‌ను ప్రధాని మోదీ కోరిన నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్, బ్రాహ్మణిని కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రధాని మోదీ, దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని మాట్లాడారు. ఈ భేటీలో రాష్ట్రంలోని పలు అంశాలు వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం.

## సీఎంతో నోబెల్ గ్రహీత
## అభిజిత్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్‌ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు- చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు- తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్‌తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్‌జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

## డ్రగ్స్ కట్టడిలో...
## హైదరాబాద్‌కు ఆరవ స్థానం

**ఎక్స్ వేదికగా పోలీసులకు సీఎం రేవంత్ అభినందనలు**

హైదరాబాద్ మే17 (నిఘా న్యూస్) డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## ఏటీఎం కార్డు తరహాలో రేషన్ కార్డుల పంపిణీ

**మెట్రో ఛార్జీల పెంపును పరిశీలించాలని ముఖ్యమంత్రిని కోరుతాను**

**జిహెచ్ఎంసిలో ద**

**హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రి సమీక్ష**

హైదరాబాద్ మే17(నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు. దానిపై ప్రభుత్వం సవిరీక్ష చేస్తుంది. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడిరచారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సవిరీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ పక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాలలో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశించారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా టెండర్ లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏద్కెనా న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్దిపొందుతున్నారు. ఇంకా అర్హుల్కెన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో విరీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హుల్కెన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, విరీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని విరీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి.



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరులో నూతనంగా నిర్మించిన శ్రీ గురుపీఠం దేవస్థానం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ని ఆలయ ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**– శివ్వంపేట, మే 16 (నిఘా న్యూస్):**



అంబర్ పేట మండలానికి చెందిన 52 మంది లబ్ధిదారులకు అంబర్ పెట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. శనివారం మండల కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ ,ఎమ్మార్వో బీ.వీరబాయి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**– అంబర్‌పేట, మే 17(నిఘా న్యూస్):**



అంబర్‌పేట డివిజన్ ప్రేమ్ నగర్‌లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కచ్చా మోరీలు నిండిపోయాయని బస్తి ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ఎంసి అధికారులకు సమాచారం అందించి సిబ్బందిని అక్కడికిపిలిపించి వ్యర్థాలను చెత్తా చెదారాన్ని క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంత్ చారి, మన్నావ బాలరాజ్, సంతోష్ చారి, గౌస్, నాగయ్య వినయ్, భార్గవి, బస్తి ప్రజలు పాల్గొన్నారు.

**– అంబర్‌పేట, మే 17(నిఘాన్యూస్ ):**

## రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు

### ఉత్తర్వు కాపీలను అందజేసిన మాజి ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్



**భైంసా, మే 17 (నిఘా న్యూస్):** భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భైంసా టౌన్‌లోని శుద్ధ వాగు ఆర్అండ్‌బి రోడ్డు నుండి శివాలయం వరకు 65లక్షల సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగింది. ఈ 65లక్షల సిసి రోడ్డు ప్రొసిడింగ్ ఉత్తర్వుల ను శివాలయ కమిటీ సభ్యులకు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ రావు పటేల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చెంద్రే, ముత్యం రెడ్డి,ఎల్ మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, విఠల్ సాయినాథ్, నాగేష్ గోపి, అట్టల్ దేవి దాస్, శివాలయం ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ నిరసన



**లోకేశ్వరం, మే 17 (నిఘా న్యూస్):** భైంసా మండలంలోని మహాగాం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బిఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసిన నిరసన చేపట్టారు. బిఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు డా.కిరణ్ కొమ్రేవార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మహాగాంలో ఇప్పటివరకు ఒక్క గింజ కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. అకాల వర్షాలతో ఎప్పుడూ ఏం జరుగుతుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట గ్రామ మాజీ ఉప సర్పంచ్ కరగిరి సాయినాథ్, భైంసా పట్టణ యువ నాయకులు రావుల పోశెట్టి, హసాదే సజన్,బి ఆర్ఎస్ యువ నాయకులు పురంశెట్టి రవి, నిర్మల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ దశరథ్,కార్యకర్తలు రైతులు తదితరులు ఉన్నారు.

## బస్సును ఢీ కొన్న జీపు ఇద్దరి మృతి



**నారాయణపేట, మే 17 (నిఘా న్యూస్):** నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఏక్లాస్ పూర్ గ్రామ పరిధిలో నారాయణపేట నుంచి గుర్మీట్కల్ వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు గుర్మీట్కల్ నుంచి నారాయణపేట వైపు వస్తున్న కమాండర్ ఢీ కొనడంతో కమాండర్‌లో ప్రయాణిస్తున్న సిపురానికి చెందిన భీమరాయ అనంతమ్మ (55) నారాయణపేట పట్టణం కుమ్మరి వీధికి చెందిన శిరీష (10) అనే అమ్మాయి చనిపోవడం జరిగింది. అదేవిధంగా అందులో ప్రయాణిస్తున్న కుమ్మరి ఊషన్న (35) జీపు డ్రైవర్ చిన్న మల్లికార్జున్ అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు కోటగిరి నరసింహ, కోటగిరి శరణమ్మ కుమ్మరి బాలకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాలను నారాయణపేట ఆసుపత్రికి తరలించారు. ఇట్టి విషయంపై నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, రేవతి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. కర్ణాటక బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్ఐ వెంకటేశ్వర్లు.

# మెట్రో నష్టాలకు యాజమాన్యమే కారణం

### పెంచిన ధరలను వెంటనే తగ్గించండి

### మెట్రో కార్యాలయం ముందు వామపక్షాల ధర్నా

**ఉప్పల్, మే 17 (నిఘా న్యూస్):** పెంచిన మెట్రో ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు శనివారం ఉప్పల్ లోని మెట్రో ప్రధాన కార్యాలయం ముందు ధర్నా చేశారు. సిపిఎం సిపిఐ, సిపిఐ (ఎమ్ ఎల్) న్యూ డెమోక్రసీ, ఎస్.యు.సి.ఐ, ఎంసిపిఐ లు సంయుక్తంగా ఈ ధర్నా నిర్వహించారు. పెంచిన మెట్రో ఛార్జీలు రద్దు చేయాలని, మెట్రో నష్టాలకి యాజమాన్యమే కారణమని, నష్టాలు పుచ్చుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని, చార్జీల పెంపుని రద్దు చేసేందుకు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినదించారు. ధర్నా అనంతరం ఎల్ అండ్ టి యాజమాన్యానికి వామపక్ష పార్టీల తరపున వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం హైదరాబాద్ సెంట్రల్ కార్యదర్శి ఎం.వెంకటేష్, సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ ఎలాంటి ఎల్ అండ్ టి యాజమాన్యం మెట్రో ఛార్జీలు పెంచడం సరైనది కాదని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ అండ్ టి యాజమాన్యం ప్రభుత్వంతో జరిగిన ఒప్పందానికి భిన్నంగా ఇప్పటికే చార్జీలు పెంచి ప్రయాణికుల నుండి అదనంగా వసూలు చేస్తున్నారని తిరిగి ఇప్పుడు చార్జీలు పెంచడం సరైనది కాదని తెలిపారు. ప్రభుత్వంతో ఎల్ అండ్ టి యాజమాన్యానికి జరిగిన ఒప్పందంలో రైల్వే నిర్వహణ ఖర్చు సగం ప్రయాణికుల నుండి మిగిలిన సగం రియల్ ఎస్టేట్ యాడ్స్ ఇతర రిటైల్ వ్యాపారాల ద్వారా సమకూర్చుకోవాలని ఉందని కానీ దానికి భిన్నంగా చార్జీలు పెంచడం సరైనది కాదని చెప్పారు. ఫెయిర్ ఫిక్సేషన్ కమిటీ మెట్రో నష్టాల్లో ఉందని చార్జీలకు సిఫార్సు చేసిందని పెంచారు. మెట్రో నష్టాలకి ఎల్ అండ్ టి యాజమాన్యమే కారణం. రోజు ఐదు లక్షల మంది ప్రయాణికుల చార్జీల ద్వారా సంవత్సరానికి 650కోట్లు వస్తుంటే యాడ్స్ ఇతర వనరుల ద్వారా 250కోట్లు మాత్రమే మెట్రో ఆదాయం వస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన 269ఎకరాల భూమిని సద్వి నియోగం చేసుకోక, తమనష్టాలు తీర్చుకోవడానికి ఇతరు వనరులు పెంచుకోక ప్రయాణికులంపై భారాలు వేయడం సరైనది కాదని చెప్పారు. దేశంలోనే చార్జీలు ఎక్కువగా ఉన్న మెట్రో సర్వీస్ హైదరాబాద్, తిరిగి ఇప్పుడు పెంచడం ప్రజలపై మరింత భారం పడుతుంది అని తెలిపారు. ఎల్ అండ్ టి యాజమాన్యం ఏకపక్షంగా పెంచిందా, లేదా దీనిలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పాత్ర ఉందా,ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేశారు. పెంచిన చార్జీలు తగ్గించకపోతే ప్రయాణికులతో కలిపి భవిష్యత్తులో ప్రజా ఉద్యమాన్ని రూపకల్పన చేస్తామని తెలిపారు. సిపిఐ నాయకులు స్టాలిన్ మాట్లాడుతూ నష్టాలు వస్తున్నాయి అనే పేరుమీద చార్జీలు పెంచడం సరైనది కాదని మెట్రో యాజమాన్యం నష్టాలకు కారణమని ఇతర ప్రత్యామ్నాయలు ఆలోచించాలని డిమాండ్ చేశారు.

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు హన్మేష్ మాట్లాడుతూ మెట్రో రైలు పర్యావరణానికి మేలు చేసేదని, ప్రజా రవాణాని లాభనష్టాలతో చూడకూడదని అవసరం అయితే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. సిపిఎం, న్యూ డెమోక్రసీ నాయకురాలు ఝాన్సీ మాట్లాడుతూ ఎల్ అండ్ టి యాజమాన్యం ఇప్పటికే వివిధ రూపాల్లో ప్రజలనుంచి వసూలు చేస్తుందని తిరిగి చార్జీల భారం పెంచడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం హైదరాబాద్ కార్యదర్శి ఎం. వెంకటేష్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం, సీపీఎం జిల్లాల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వినోద, ఎం.శ్రీనివాస్ రావు, దశరథ్, జిల్లా కమిటీ సభ్యులు జె. వెంకన్న, ఎం. నరేష్, ఆర్.సంతోష్, నాయకులు గణేష్, గౌస్, నాగరాజు , బిష్మా చారి సిపిఐ హైదరాబాద్ జిల్లా నాయకులు స్టాలిన్, యాదగిరి, శ్రీనివాస్ సీపీఎం ఎల్ మాస్ లైన్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేష్, స్వరూప, ప్రదీప్, సీపీఎం ఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి ఝాన్సీ, అనురాధ, అరుణ, అనసూయ ఎంసీపీఐ (యూ) జాతీయ కార్యదర్శి అనిల్ కుమార్, ఎస్ యుసిఐ(యు) నాయకులు తేజ, సీపీఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు వృత్తి విద్యల్లో శిక్షణ

### క్రాఫ్ట్ జన్ స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయం

**రామంతాపూర్, మే 17 (నిఘా న్యూస్):** క్రాఫ్ట్ జన్ ఫౌండేషన్ నాబార్డ్ సౌజన్యంతో మానసిక దివ్యాంగులైన పెద్దలకు వివిధ చేతితో తయారు చేసే హస్తకళలు ఇతర అలంకారాన వస్తువుల తయారీ శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని గత మూడు రోజులుగా రామంతాపూర్ లోని సెయింట్ జాన్స్ సెమినరీలో కొనసాగి ముగిసింది. ఈ శిక్షణ తరగతులను పరిశీలించిన మానసిక దివ్యాంగుల శిక్షణ పాఠశాలల అధినేతలు నాబార్డ్ అధికారులు మాట్లాడుతూ మానసిక దివ్యాంగులు తయారు చేసిన వివిధ రకాల హస్తకళలు అలంకరణ వస్తువులు లను విస్తృత ప్రచారం కల్పించి కార్పొరేట్ స్థాయిలో విక్రయాలు కల్పించి మానసిక దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తూ ఉన్న క్రాఫ్ట్ జన్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. హస్తకళలతోపాటు ఉపాధి కల్పించే



ఎంపిక చేసిన కొన్ని వృత్తి విద్యల్లో కూడా మానసిక దివ్యాంగులకు శిక్షణ ఇవ్వడానికి క్రాఫ్ట్ జన్ సంస్థ కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా మేనేజర్ హర్ష రఘురాంతో పాటు మానసిక దివ్యాంగులకు శిక్షణ ఇచ్చే వివిధ విద్యాసంస్థల అధిపతులు పి. మధుసూదన్ రెడ్డి శ్రీదేవి ప్రసాద్ దాసరపల్లి జోషి ప్రీతి సీమధనుంజయ్. రాజేష్ మరియా డాక్టర్ వీరు రాజు అశోక్ మేఘరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

● కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న రోగులు ● ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నేతలు

**ఉప్పల్, మే 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర నేతృత్వంలో డివిజన్ బిజెపి నాయకులు సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశీల్య రాణి ని కలిసి హెల్త్ సెంటర్ లోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ జనాభా సుమారు 85 వేలు పైచిలుకు ఉంటుందని ఇంత జనాభా గల ఉప్పల్ కు ప్రైమరీ హెల్త్ సెంటర్ సరిపోదని అన్నారు. కేవలం 20 వేల జనాభాకు మాత్రమే సరిపోతుందని పేర్కొన్నారు. బస్తీ దవాఖానాలు ఏమాత్రం సౌకర్యాలు లేవని పేరుకి మాత్రమే నడుస్తున్నాయన్నారు.



బస్తీ దవాఖానాలు నిరంతర సేవలు అందేలా చూడాలని కోరినట్లు తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ స్కీం కింద పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ స్కీమ్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఆచరణలో ఇంకా పెట్టలేదన్నారు. ఉప్పల్ డివిజన్లో ఖచ్చితంగా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అవసరం ఉందని అవసరమైతే ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ లను కలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి, తీగ విఠల్ రావు ముదిరాజ్, శ్రీధర్ గుప్తా, పంజాల శ్రవణ్ గౌడ్, దువ్వాళ రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి, అడపు రమేష్, నామ శ్రవణ్, ఆకుల రిషికేష్, స్వామి గౌడ్, అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### ఎండ నుండి రక్షణకు స్వీయ జాగ్రత్తలు అవసరం

**తిరుపతి, మే 17(నిఘా న్యూస్):** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ పిజి కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద, కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1 అధికారిణి డాక్టర్. కృష్ణవేణి మాట్లాడుతూ ఈ వేసవికాలంలో ఎండ నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి స్వీయ జాగ్రత్తలు పాటించాలి అన్నారు. మంచినీళ్లు ఎక్కువగా తాగటం, ఎండ సమయంలో బయటికి వెళ్లకుండా ఉండటం చేయాలన్నారు . తెల్లటి దుస్తులు ధరించడం వలన ఎండ తీవ్రత నుండి కాపాడుకోవచ్చు అన్నారు. కళాశాల ఆఫీసు సూపరిండెంట్ శాంతి మాట్లాడుతూ ద్రవ పదార్థాలను ఆహారంగా తీసుకోవడం వలన శరీరంలో నీటి శాతాన్ని పెంచుకోవచ్చు అన్నారు. ఎండలో వెళ్లేటప్పుడు గొడుగును వాడటం మంచిది అన్నారు. ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ .కె.పి.పద్మజ మాట్లాడుతూ కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి చలువ పదార్థాలను తాగాలని అన్నారు. చెత్తను కాల్చడం వంటి పనుల వలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది అన్నారు. సుమతి మాట్లాడుతూ వడదెబ్బ వలన ఆరోగ్యం క్షీణిస్తుంది అన్నారు. అది తగలకుండా



జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణాంక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన తక్షణ కర్తవ్యం అన్నారు. బయోటెక్నాలజీ అధ్యాపకులు డాక్టర్.హేమలత మాట్లాడుతూ వడ దెబ్బ తగిలిన వారికి ఎటువంటి ప్రాథమిక చికిత్స అందించాలి అనే విషయాలపై విద్యార్థినులకు అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం అందరూ బీట్ ద హీట్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సుహాసిని,డాక్టర్ లక్ష్మీదేవి,డాక్టర్. శ్రీలత, ఆఫీసు సిబ్బంది సంధ్య, నీరజ, సుజాత, సువర్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కురుమలు సత్తా చాటాలి

### కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి ఐలన్న

**కరీంనగర్, మే 17(నిఘా న్యూస్):** స్తులాపూర్ గ్రామ కురుమ సంఘం నాయకులు కరీంనగర్ జిల్లా కురుమ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కడారి అయిలన్న కురుమను కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కడారి అయిలన్న కురుమ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలోని కురుమ సంఘం నాయకులు ప్రతి గ్రామం నుండి వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పిటిసి, సహకార సంఘాల చైర్మన్, డైరెక్టర్, కార్పొరేషన్ లో కార్పొరేటర్, పట్టణాలలో కౌన్సిలర్ మొదలైన స్థానాలలో వారి వారి అవకాశాలను, అర్హతలను బట్టి పోటీకి సిద్ధం కావాలన్నారు. తమకు వచ్చిన ఏ చిన్నపాటి అవకాశాన్నైనా వినియోగించుకొని ప్రజా ప్రతినిధులుగా గెలుపొందాలన్నారు. గతంలో చూస్తే కురుమలు మన బీరప్ప స్వామి దేవాలయ ఆవరణలో గల మర్రి చెట్టు కింద కూర్చుని మాట ఇచ్చినారు, అంటే వందకు వంద శాతం ఓట్లని గంప గుత్తగా వేసి, కొన్ని దశాబ్దాలుగా వేరే వారిని ప్రజా ప్రతినిధులుగా గెలిపించడం జరుగుతుందన్నారు.కానీ ప్రస్తుత పరిస్థితులలో నీతికి నిజాయితీకి పేరున్న మనమే పోటీలో నిలిచి, మన ఓట్లు వేసుకోవడంతో పాటు, ఇతరుల మన్ననలు పొంది అత్యధిక శాతం ఓట్లతో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొంది మన కురుమల సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బైకని సమ్మయ్య, దయ్యాల అశోక్, సెలివిల్ల సంపత్, బైకని శ్రీనివాస్, దయ్యాల అశోక్, బైకని శ్రీనివాస్, దయ్యాల మహేందర్, దయ్యాల రమేష్, వెంగల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీలకు అండగా బిజెపి

### నిత్యావసరాలు పంపిణీ చేసిన ఢిల్లీ బాబు



**వై రామవరం, మే 17 (నిఘా న్యూస్):** ప్రమాదశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కారం బాబురావు, కారం లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు). ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి వంటపాత్రలు దుప్పట్లు, చీరలు, కూరగాయలు, పప్పులు,అందించారు.బాధితులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తక్షణ సాయం అందివ్వాలని, నష్టపరిహారాన్ని అంచనా వేసి, పేద గిరిజన కుటుంబాన్ని ఆదుకుని పక్కగృహ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఈక బుల్లి కొండలు దొర, వై.రామవరం మండల బిజెపి అధ్యక్షులు కడబాల ఆది విష్ణు, సారపు వీర ప్రతాప్ దొర, బుడమల అబ్బాయి రెడ్డి,సర్పంచ్ కత్రం చెన్నారావు, కూటమి నాయకులు ఈక నరసన్న దొర, మద్దికొండ మోహన్, వలల వెంకిటేశ్వరాలు, మాజీ సర్పంచ్ పూసం అమ్మన్న దొర, మడి కామరాజు, కుంజం సత్తిబాబు, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన ప్రదర్శనలు




**ఉప్పల్, మే 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం శ్రీ చంద్ర కళా నిలయం పేరిణి, ఆంధ్ర నాట్యం గురువు సంతోష్ పెరుమాండ్ల వారి శిష్య బృందంచే ప్రదర్శింప చేశారు. శ్లోకం, పుష్పాంజలి, దేవి కైవారం, నారాయణతే నమో, నమో, మూషిక వాహన, ఇదిగో భద్రాద్రి, తిల్లాన, మహా గణపతిమ్, కొండలలో నెలకొన్న, సంధ్య తాండవం, ముద్దుగారే యశోద, సాహిత్య పల్లవి, దశావతరములు అంశాలను కృతిక రెడ్డి, మనోజ్ఞ, వైష్ణవి, అక్షర, ప్రవస్తి,సంజన, హరిణి, మధుప్రియ, రశ్మిత, దీక్షిత్ , అమృతవల్లి, నందిత, భువన, గ్రీష్మ శ్రీ, అమూల్య, సుహాని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## హిందూ సంస్కృతి తోనే దేశ రక్షణ ముడిపడి ఉన్నది

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### కర్నూలు జిల్లా టిటిడి కార్యనిర్వాహకులు వెంకటరెడ్డి



**కర్నూలు, మే 17 (నిఘా న్యూస్):** మన పురాణ ఇతిహాసాలు ధర్మానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చాయో దేశ భక్తి, దేశ రక్షణ, ఈదేశం పట్ల మనం నడుచుకోవలసిన విధివిధానాలను ఘంటాపదంగా నొక్కి చెప్పాయని, అందుకే ప్రతి వ్యక్తి పురాణ ఇతిహాసాలను గురించి తెలుసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా ఆలూరు మండలం అరికెర గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. అంతకు ముందు ప్రతిరోజు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇ.ఆర్.కె.వి. ప్రసాద్ రావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో నాగరాజాచార్యులు, వేదపండితులు అచ్యుత్, గోపాలచార్యులు, శేషయ్యాచార్యులు, రంగయ్యాచార్యులు, గ్రామ పెద్దలు భీమేశ్ రెడ్డి, మల్లిఖార్జున, తిరుమల రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## హిందూ ఏక్తా యాత్రను విజయ వంతం చేయాలి

**హుజురాబాద్, మే17 (నిఘా న్యూస్):** హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణంలోని శిశు మందిర్ లో శనివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర, తిరంగా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో కరీంనగర్‌లో నిర్వహించే యాత్రలను హిందువులంతా ఏకమై విజయ వంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో హిందువులపైన జరుగుతున్న టువంటి దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని హిందువులంతా సంఘటితమై హిందువుల శక్తి చాటాలని పిలుపునిచ్చారు. ఈనెల 20వ తేదీన హుజరాబాద్‌లో తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి యువకులు విద్యార్థులు రైతులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయ కులు, ప్రజలు తరలివచ్చి దేశభక్తిని చాటుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రావుల వేణు, తూముల శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, అంకటి వాసు, నరాల రాజశేఖర్, తిప్ప బత్తిని రాజు, రమేష్, విజయ్, చంద్రిక, వెంకటేష్, సదయ్య, దేవేంద్ర, రేణుక, వినయ్, రజిత,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు కరాటే నేర్పించాలి

### తిరుపతి విజిలెన్స్ ఎస్పి శ్రీనివాస్



**శ్రీకాళహస్తి, మే 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్నంలోని అమరావతి జూనియర్ కళాశాల నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా సంస్థ ఫౌండర్ డాక్టర్ ఎం ఎం రవి కుమార్, ఆల్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజాసిగామణి రిటైర్డ్ ఎస్పీ, తిరుపతి విజిలెన్స్ ఎస్పి శ్రీనివాస్, శ్రీకాళహస్తి టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి, శ్రీకాళహస్తి ఎంఈఓ 2 బాలయ్య, సౌత్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ రాఘవులు, సంస్థ శ్రీకాళహస్తి ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గరికపాటి రమేష్, సెక్రటరీ రాజేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబా ఫరీద్, హానరబుల్ ప్రెసిడెంట్ జమ్రుద్దీన్ భాష సయ్యద్ అహ్మద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా అమరవీరుడు జవాన్ మురళి నాయక్ కు మౌనంతో నివాళులర్పించారు. అలాగే ఆపరేషన్ సింధూర్ లో ఇద్దరు మహిళల సోఫియా, వ్యోమిక నాయకత్వంలో విజయ వంతం అవడం గర్వకారణం అని తెలిపారు. సమాజంలో స్త్రీలపై జరిగే అఘాయిత్యాలను నిర్మూలించడం కోసం కరాటే విద్యార్థి దశ లోనే నేర్పించాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు కరాటే వారిలో ఆత్మస్థైర్యం నింపడమే కాకుండా శారీరక మానసిక ఉత్సాహం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా స్పోర్ట్స్‌లో భాగంగా కరాటే కుంఫు వారిపై చదువులకు ఉద్యోగాలకు ఈ సర్టిఫికెట్ ఉపయోగ పడుతుందని తెలిపారు. అలాగే మా సంస్థ తరఫున ప్రతి పాఠశాలలో, కరాటేపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా సంస్థ ఆధ్వర్యంలో నిర్ణయించారు.

## ధర్మరాజుల స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**కుప్పం, మే 17 (నిఘా న్యూస్):** గుడిపల్లి మండలంలోని యామనూరులో వెలసిన శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు రథోత్సవం వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ యామనూరు గ్రామాన్ని సందర్శించి, రథోత్సవానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ రథయాత్ర మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, పోలీసుల మోహరింపు, సీసీ కెమెరా పర్యవేక్షణ వంటి అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని, మహిళల భద్రతకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న ఎస్పీని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతించి, పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం డి.ఎస్పీ పార్థసారథి, ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## హైపర్ టెన్షన్‌పై అవగాహన సదస్సు

**శామీర్‌పేట, మే17 (నిఘా న్యూస్):** ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్స వాన్ని పురస్కరించుకొని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. హైపర్‌టెన్షన్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్థానికంగా ఒక ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, నర్సులు, పాల్గొన్నారు. తదుపరి ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ.ఉమా గౌరి మాట్లాడుతూ నివారణకు అనుసరిం చవలసిన జీవనశైలిని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం, ధూమపానం మానడం వంటి విషయాలపై ప్రాముఖ్యత వివరించారు. జిల్లా ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరి "హైపర్‌టెన్షన్ లాంటి జీవనశైలి సంబంధిత వ్యాధులు మౌనంగా ఉండి, అనేక శారీరక సమస్యలకు దారి తీస్తాయి. వాటిని సమయానికి గుర్తించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఈఎ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీతా, సహాయ జిల్లా సిఈఎ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్, కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రామాదేవి సిబ్బంది పాల్గొన్నారు.




# ఉపాధి కూలీలకు పని కల్పించండి



### వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

వలిగొండ, మే 17(నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలో ఖాళీగా ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును వెంటనే భర్తీ చేసి పనులు లేక ఖాళీగా ఉంటున్న ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం వలిగొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కూలీలతో నిరసన తెలియజేసి అనంతరం అందుబాటులో ఉన్న బిల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ వలిగొండ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న వలిగొండ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ లేక కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ భర్తీ కోసం జిల్లా అధికారులు ఇచ్చిన ఆర్డర్ కాపీని అమలు చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించి ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపడుతున్న వలిగొండలో మాత్రం ఉపాధి పనులు కల్పించక పోవడంతో అనేకమంది పేదలు వ్యవసాయ కూలీలు ఎలాంటి పనులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వలిగొండలోని కూలీలకు ఉపాధి కల్పించే విధంగా పనులను ప్రారంభించాలని గతంలో పనులు చేసిన కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాక పోవడంతో కూలీలు పోస్ట్ ఆఫీస్, మండల ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయని వెంటనే జిల్లా స్థాయి అధికారులు స్పందించి కూలీలకు ఉపాధి పనులు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కూలీలందరినీ సమీకరించి ఉపాధి హామీ మండల కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కూర శ్రీనివాస్ గర్దాసు నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కొండూరు సత్తయ్య, మండల నాయకులు ఆలకుంట్ల నరసింహ, వేముల లక్ష్మయ్య, కూలీలు దబ్బటి లక్ష్మి, కీర్తి జ్యోతి, కుక్కల జయమ్మ, రేగు మేడారమ్మ, నీలిగొండ జయమ్మ, పబ్బు పుష్ప, దేశబోయిన ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# పెద్దరామపురం టిడిపి నూతన కార్యవర్గం



**చంద్రగిరి, మే17 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పులివర్తివారి పల్లెలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలను రెండో రోజు శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డిల సమక్షంలో అబ్జర్వర్లు రమేష్ రెడ్డి,సింధు సుధ, సత్తురు ధనంజయ రెడ్డి పర్యవేక్షణలో రెండో రోజు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు ఎన్నుకోవడం జరిగినది.రెండో రోజు పెద్దరామపురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అనంతనేని బాలాజీ, జనరల్ సెక్రెటరీ ఊటుకూరు శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదే విధంగా అచ్చుమ్మ అగ్రహారం గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి యన్.నాగమణి నాయుడు, కె.వడ్డేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బి.సుధాకర్ నాయుడు,ప్రధాన కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం,కావలివారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.శివకుమార్,ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు, ఆదేనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం.గుణాకర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి పార్థసారది నాయుడు,మొగరాల గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆర్.రాజేంద్ర ప్రసాద్ నాయుడు,ప్రధాన కార్యదర్శి పి.బ్రహ్మయ్య, గానుగపెంట గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇ.సుబ్రహ్మణ్యం,ప్రధాన కార్యదర్శి ఐ.తేజ కృష్ణ, వల్లివేడు గ్రామ కమిటీ అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి, పేరసానిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పి.దాము, ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు, రమణయ్యగారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు జి.షాజహాన్ భాష,ప్రధాన కార్యదర్శి ముని రాజా, ఓబులశెట్టివారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జె.ఆనంద్,ప్రధాన కార్యదర్శి రఘురాం,దామలచెరువు గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడసాని నాగరాజు నాయుడు,ప్రధాన కార్యదర్శి డి.నవీన్ కుమార్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.పలువురు నేతలు వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నంగా బాబురెడ్డి,బొల్లినేని మహేష్, చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, సుధాకర్ రెడ్డి, అనంతనేని బుల్లి నాయుడు, మోహన్ కృష్ణ, రెడ్డి ప్రసాద్, టిడిపి మహిళా నేత నందీశ్వరి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో పర్యటించిన మంత్రి జనార్దన్ రెడ్డి



**కొలిమిగుండ్ల, మే 17 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం నాడు పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత దేశ సైనికులకు మద్దతుగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులు కూటమి నాయ కులు కార్యకర్తలు ప్రజలతో కలిసి జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి. ఆర్. లక్ష్మీరెడ్డి, జయలక్ష్మి రెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, బాయికాటి బ్రదర్స్, బాలస్వామి రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కలవటాల కృష్ణ రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, దాసరి గోపాల్, కోటపాడు శివరామిరెడ్డి, మూల శివారెడ్డి, సూరి, వెంకటేశ్వర్లు, బెలుం రఘురామిరెడ్డి, తపాలా హుసేని, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, కత్తి రామదాసు, పెద్దవెంతుర్ల చెన్నారెడ్డి, కొలిమిగుండ్ల అందే రాము, బొట్టు స్వామి, వెంకటరాముడు, మంధా విజయ్, ఎర్రగుడి రాజగోపాల్, నిమ్మకాయల దస్తగిరి, ఇటిక్యాల శివారెడ్డి, శివప్రసాద్ రెడ్డి, నరసింహారెడ్డి, విజయ్, టిడిపి యువ నాయకుడు వేణుయాదవ్, పి.చిన్నపరెడ్డి, సూరపురెడ్డి విశ్వనాథరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, సురేష్ నాయుడు, కొండారెడ్డి, నంద్యాల ప్రసాద్, తోట పరమేశ్వర్ రెడ్డి, మహిళ నాయకురాలు రమణమ్మ, సాయి ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, వీఆర్వోలు, ఇంకా మండలంలోని అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 20 మంది మావోయిస్టుల అరెస్ట్

### లొంగి పోయిన 8 మంది మావోయిస్టులు




**చింతూరు, మే 17 (నిఘా న్యూస్):** చత్తీస్గడ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రిగుట్ట, అడవుల్లో నిరంతరం భద్రతా దళాలు నిర్వహిస్తున్న కుంబిగ్ కు విజయం లభించింది. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా ఎస్పి డాక్టర్ పి. శబరిష్, ఇతర ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో పోలీసులు 20 మంది మావోయిస్టులను శనివారం అరెస్ట్ చేశారు. మరో 8మంది మావోయిస్టులు లొంగిపోయారు. భారీ మొత్తంలో ఆయుధాలు, వారి వద్ద ఉన్న పేలుడు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఇచ్చిన ప్రకటన ప్రకారం మావోయిస్టుల ప్రధాన ఆపరేషన్ కింద వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం, ఎలిమిడి చత్తీస్గడ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో పోలీసులు మావోయిస్టులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన మావోయిస్టులలో డివిజన్ కమిటీ సభ్యుడు, ఏరియా కమిటీ సభ్యులు ఐదు మంది, 14 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. కర్రగుట్ట ఆపరేషన్ లో 31 మంది మావోయిస్టు భద్రతా దళాలు హతమార్చిన సంగతి విధితమే. కొంతమంది సిబ్బంది అమరులయ్యారు. కొంతమంది గాయపడ్డారు. గాలింపు చర్యల్లో సమయంలో ఐ ఈ డి లను అమర్చడం ద్వారా గెరిల్లా స్థావరాన్ని ఏర్పరచడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 8న గిరిజనుల అడవిలోకి వెళ్లొద్దని మావోయిస్టులు హెచ్చరించారు. అదే ప్రాంతంలో 20 మంది మావోయిస్టులను అరెస్టు చేయటం పెద్ద విజయం గా పేర్కొన్నారు. అరెస్టు అయిన మావోయిస్టులందరూ తెలంగాణ, చత్తీస్గడ్, ఒరిస్సా మావోయిస్టుల సంస్థలోనే పనిచేస్తున్నారన్నారు. భద్రతా దళాల అప్రమత్తత, ఖచ్చితమైన చర్య కారణంగా ఒక పెద్ద విజయం లభించింది. అరెస్టు చేసిన మావోయిస్టుల వద్ద ఇన్సస్, ఎస్ఎల్ఆర్, 303, 8 ఎంఎం రైఫిల్, లైవ్ గ్రేనేడ్స్, నాలుగు వాకి టాకీలు, ఆరు రేడియోలు, పెన్ డ్రైవ్ లు, 6, రెండు కిట్ బ్యాగులు, విప్లవ సాహిత్యం, 58 వేల 155 రూపాయలు పైకం స్వాధీనం చేసుకున్నారు. పోరు కన్నా ఊరు మిన్న సొంత ఊరుకు రండి. అనే నినాదంతో ఎస్పీ శబరీష్ ప్రజల్లోకి వెళ్తున్నారు. జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోయిన మావోయిస్టులకు 24 గంటల్లోగా పైకము బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

## రజక సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం

### రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతపూర్, మే 17 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్లోని ఆనంద నగర్ లో రామంతపూర్ రజక సేవా సంఘం ధోబి ఘాట్ దగ్గర సంఘం భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి 32 లక్షల రూపాయలను రామంతపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి మంజూరు చేయించారు. శనివారం మొదటి అంతస్తు పనులను కార్పోరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ రామంతపూర్ రజక సంఘం వారి అవసరాలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు. నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కు రజక సంఘం ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, రామంతపూర్ రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి దానయ్య, బోసాని పవన్, జిత్తు, శంభు లింగం, బొడ్డుపల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**ఉప్పల్, మే 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి రామలింగేశ్వర సహిత సాయిబాబా దేవస్థానంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది.శనివారం జరిగిన స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లుకాస్, వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రావు,ఆలయ కమిటీ అధ్యక్షులు నామని నాగరాజు, అధ్యక్షులు పొన్న యాదగిరి, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు దూబ కృష్ణ, కోశాధికారి పోచం వేణు, ఆకారపు అరుణ్, ఉపేందర్ రెడ్డి, సత్తిరెడ్డి సందీప్, భాస్కర్, బ్రహ్మచారి, శ్రీధర్, ప్రసాద్, పల్లె రవి ప్రసాద్, దుర్గా ప్రసాద్, రాజ్య గుప్తా, రామ్ బ్రహ్మం, శ్రీహరి, సురేందర్ రెడ్డి, మదర్ వలి, పూర్ణచందర్ రెడ్డి, కృష్ణ, శ్రీను, చారి, లక్ష్మి, పుష్ప, ఉష, రూన్సీ, పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల అమ్మకాన్ని నిరోధించండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్



**ముస్తాబాద్, మే 17(నిఘా న్యూస్):** అనుమతులు లేకుండా ముందస్తు బుక్స్ ,అడ్మిషన్ చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ రోజు రోజుకు ప్రవేటు పాఠశాలలు విద్యా శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల వలె పుట్టుకస్తూ, బుక్స్, అడ్మిషన్లు ముందస్తు ఫీజుల మోత ప్రారంభమైందని పేర్కొన్నారు. పాఠశాలల యజమాన్యాలు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వాల నియంత్రణ లేకుండా పాఠశాలలు నడిపిస్తున్నారని తెలిపారు. మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు దృష్టి సాధించాలని,ముఖ్యంగా ప్రవేట్ పాఠశాలల ప్లే గ్రౌండ్, మౌలిక వసతులు, ఫిట్నెస్ లేని బస్సుల పై అధికారులు దృష్టి పెట్టాలని వెల్లడించారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

## అన్న సమారాధనలో పాల్గొన్న బిగ్ బాస్ ఫేం జశ్వంత్ జెస్సీ



**శేరిలింగంపల్లి, మే 17 (నిఘా న్యూస్):** హెూప్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమం ఎంతో గొప్పదని బిగ్ బాస్ రియాల్టీ షో ఫేం జశ్వంత్ జెస్సీ తెలిపారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుడా కాలనీలో హెూప్ కార్యాలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. గత 30నెలలుగా హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేలాది మందికి ప్రతీ శనివారం భోజనాలు అందచేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు, పేద విద్యార్థులకు ప్రోత్సాహం, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, వైద్య సహాయాలు నిరంతరం చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్ తో పాటు హెూప్ ఫౌండేషన్ సభ్యులు పెద్ద ఏత్తున పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం



**శేరిలింగంపల్లి, మే 17 (నిఘా న్యూస్):** చందా నగర్ డివిజన్ పరిధిలో ని జవహర్ నగర్ కాలనీలో గల రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనులకు హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ 36 వేల రూపాయల నగదును అందచేశారు. ఈ మేరకు శనివారం హెూప్ ఫౌండేషన్ కార్యాలయంలో బిగ్ బాస్ రియాల్టీ షో ఫేం జెస్సీ జశ్వంత్ ఆలయ కమిటీ సభ్యులకు నగదు ఆందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జశ్వంత్ మాట్లాడుతూ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనీయాడారు. ఈ కార్యక్రమంలో మహేశ్ కుర్ర, ఫౌండేషన్ సభ్యులు రవికుమార్, ఆపర్ణ, ఆలయ కమిటి సభ్యులు అనంత రాం, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి వెరిఫికేషన్‌ను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్, మే 17(నిఘా న్యూస్):** భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలానికి సంబంధించిన భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం మద్దూరు తహాసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న భూ సమస్యల దరఖాస్తుల వెరిఫికేషన్ ను కలెక్టర్ పర్యవేక్షించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలో వచ్చిన మొత్తం దరఖాస్తుల వెరిఫికేషన్ వేగంగా చేయాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్, ప్రొసీడింగ్స్, ల్యాండ్ సర్వే ఎంత వరకు వచ్చిందని భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి ని అడిగి తెలుసు కున్నారు. తిరస్కరించిన దరఖాస్తులపై ఖచ్చితమైన స్పష్టత ఉండాలన్నారు. ఎందుకు తిరస్కరించామనే కారణాన్ని రైతులకు చెప్పాల్సిన అవసరం ఉంటుందన్నారు. నెలాఖరు నాటికి వంద శాతం దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. భూ సమస్యలకు చట్ట ప్రకారం పరిష్కారం చూపే బాధ్యత అధికారులదేనని ఆమె స్పష్టం చేశారు. విరాసత్ దరఖాస్తుల పరిష్కారానికి నిబంధనలను అనుసరించాలన్నారు. పైలెట్ మండలంలో అధికారులు భూ సమస్యలకు చూపించే పరిష్కారాలనే మళ్ళీ కొత్తగా ఎంపిక చేసే ఒక్కో పైలెట్ మండలాలలో వర్తింప చేసే అవకాశం ఉంటుందని, అందుకే ఒకటికి రెండుసార్లు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ రామచంద్ర నాయక్, భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి, మద్దూరు,కొత్తపల్లి, కోస్గి, తహాసిల్దారులు, మహేశ్ గౌడ్,జయ రాములు, బక్క శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, రెవెన్యూ బృందం పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు



**ఉప్పల్, మే 17(నిఘా న్యూస్):** ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు శనివారం టౌన్ ప్లానింగ్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్యన బీరప్ప గడ్డ నుండి కావేరి నగర్ నాలా వరకు ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని వ్యాపారులు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫుట్ పాత్ లు ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న వారికి పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది హెచ్చరికలు జారీ చేసిన వారిలో మార్పు రాలేదని పేర్కొన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ గత పది రోజుల క్రితం పాదయాత్ర చేసి ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఫుట్ పాత్ ఆక్రమణ దారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆక్రమణలు తొలగించుకుంటే వారికి ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి విజయశ్రీ, సూపర్వైజర్ సురేష్, సిబ్బంది రాజు, శ్రీనివాస్ ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# మెట్రో ప్రాజెక్టుపై కలెక్టర్ సమీక్ష




**విశాఖపట్నం, మే 17 (నిఘా న్యూస్):** మెట్రో ఇతర ప్రాజెక్టుల భూ సేకరణ పై విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ జెసి,డి ఆర్వోలతో శనివారం సమీక్షించారు.ప్రాజెక్టు తుది చర్యలు ఇతర ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో భూములు సేకరించి నివేదించాలని సూచించారు. జేసీ,మయూర్ అశోక్, డిఆర్వో భవాని శంకర్ ఆర్డీవోలు శ్రీలేఖ సంగీత్ మాధుర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘానికి హిట్ ద బీట్ అను అవార్డు

**తిరుపతి, మే 17(నిఘా న్యూస్):** తిరుపతి ఆర్యవైశ్య సంఘానికి హిట్ ద బీట్ అను అవార్డు ను అందజేసిన తిరుపతి నగర కమిషనర్ మౌర్య కు ఆర్యవైశ్య సంఘం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్య సంఘం ఇటీవల ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర తిరుపతి ప్రజలకి ఎండ వేడిమికి కాస్త ఉపశమనం కలిగేలా ఏర్పాటుచేసిన గ్రీన్ మ్యాట్స్ కార్యక్రమానికి తిరుపతి మున్సిపాలిటీ ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్ర మము నందు హిట్ ద బీట్ అను అవార్డుని ఆర్యవైశ్య సంఘానికి ఇవ్వడం అనేది ఆర్యవైశ్యులు గర్వించదగ్గ విషయంగా తెలియజేస్తున్నాం ఆర్య వైశ్యులు ఎన్నో విధాలైన సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటారు. ఈ గ్రీన్ మ్యాట్స్ అనేది ప్రతి తిరుపతి వాసునికి ఉపయోగపడేదని ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య ఐఏఎస్ అభినందిస్తూ అవార్డు అందించడం వారి యొక్క ఉత్సాహపరిచే విధానానికి ఆర్యవైశ్య సంఘం ధన్యవాదాలు తెలియజేస్తుంది. ఈ అవార్డు ఆర్యవైశ్యులందరి తరపున ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు స్వీకరించారని ఇందుమూలంగా తెలియజేస్తూ ఊహించని ఈ విధంగా ఒక చిరు సత్కారాన్ని మున్సిపల్ అధికారులు ఇవ్వడం అనేది సభ్యులందరూ కూడా తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమము చేయాలని ఆలోచన రాగానే సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దున్నుకుర్తి నరసింహులు సభ్యులందరినీ కూడా ప్రశంసరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# భివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం,మే 17(నిఘా న్యూస్):** మౌలిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్,ఢఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు అమ్మే షెడ్డ్ లు, స్టాల్స్, చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ వ్యాపారులతో ముచ్చటించారు.మార్చి 12న కలెక్టర్, వీధి వ్యాపారాల ప్రాంగణం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కూరగాయల వ్యాపారులు తమకు సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని , లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని,వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి యుద్ధప్రతిపాదన పనులు మొదలు పెట్టారు.వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ మధ్య వరుసలో ఏర్పాటు చేస్తున్న రెండు షెడ్ లు, వర్షం నీరు పోయే విధానం, టాయిలెట్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని,భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యవంతంగా ఉండేలా కావాలసిన అభివృద్ధి పనులు చేపట్టామని, వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు.మనం ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త, కూరగాయల వ్యర్థాలు ఉండకుండా జాగ్రత్తలు, నియమాలు తీసుకొని మార్కెట్ శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారుల ప్రాగణంలో దుర్వాసన రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.

# వేములవాడలో ఘనంగా ఐఎంఏ డాక్టర్ల తిరంగా ర్యాలీ




**సిరిసిల్ల, మే 17(నిఘా న్యూస్):** భారత రక్షణ శక్తిని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా ముగియడంతో దేశవ్యాప్తంగా దేశభక్తి పరవశం నెలకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ) ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా దేవాలయ వీధి మార్గాల్లో సాగి, రాజన్న ఆలయ ప్రధాన ద్వారం ముందు ముగిసింది. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, నర్సులు, లయన్స్ క్లబ్ సభ్యులు, న్యాయవాదులు, అవోపా సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి చేతుల్లో జాతీయ పతాకాలు లలాటాన్ని తాకుతుండగా, వందే మాతరం జైహింద్ నినాదాలతో వాతావరణం దేశభక్తి స్ఫూర్తితో మార్మోగింది.
ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యులు మాట్లాడుతూ భారత సైన్యం చూపించిన సాహసం, సమర్థత దేశాన్ని గర్వపడేలా చేసిందని అభినందిస్తూ ఈ ర్యాలీని నిర్వహించామన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారత జాతి ఖ్యాతి ప్రపంచాన్ని చాటిందని వారు అభిలాషించారు. దీంతో దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికులకు వందనం చెప్పే కార్యక్రమంగా ఈ ర్యాలీ నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అభినయ్ ఐఎంఎస్ సెక్రటరీ డాక్టర్ పద్మలత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోగసి చైర్మన్ సీనియర్ వైద్యులు డాక్టర్ మనోహర్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ అనిల్, డాక్టర్ సంతోషారి, డాక్టర్ సంధ్య, డాక్టర్ తిరుపతి డాక్టర్ ప్రదీప్ డాక్టర్ సింధు, డాక్టర్ మహేందర్, డాక్టర్ వర్షా రెడ్డి డాక్టర్ రాజేందర్, డాక్టర్ కీర్తి ప్రియ డాక్టర్ సంధ్య లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్, ఆవోప ప్రెసిడెంట్ మహేష్ అడ్వకేట్ సభ్యులు కిషోర్ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ కటకం జనార్ధన్, నిమ్మిశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో బండారి రాజిరెడ్డికి ఘన నివాళి



### రాజకీయ గురువైన రాజిరెడ్డిని తలుచుకుంటూ కన్నీటి పర్యంతమైన సాయి జన్ శేఖర్

**హైదరాబాద్, మే 17 (నిఘా న్యూస్):** టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో ఉప్పల్ తొలి శాసనసభ్యులు కీర్తిశేషులు బండారి రాజిరెడ్డికి నాచారంలోని ఏ ఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. రాజకీయంగా నాకు ఓనమాలు నేర్పింది బండారి రాజిరెడ్డి అంటూ సాయి జెన్ శేఖర్ కన్నీటి పర్యంతమయ్యారు. నిజాయితీకి నిలువుటద్దం బండారి రాజిరెడ్డి అని గుర్తు చేసుకుంటూ వారిని స్మరించటం జరిగింది. సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్న బండారి రాజారెడ్డి చూపిన బాటలోనే నడుస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిజాయితీ గల పాలనా అందిస్తానని తెలియజేశారు. రాజకీయ నాయకులు ఎందరో పుడతారు పోతారు కానీ రాజి రెడ్డి జననం ఒక చరిత్ర మరణం కూడా చరిత్రని అని పలువురు కొనియాడారు. రాష్ట్ర చరిత్రలోనే ఏ నాయకునికి ఇంత పెద్ద ఎత్తున సంతాప సభలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని గత వారం రోజులుగా ప్రతిరోజు రెండు మూడు కాలనీలలో సంతాప సభలు ఏర్పాటు చేయడం రాజిరెడ్డి కే దక్కిందన్నారు.

## ఈ విద్యా సంవత్సరం నుండి

# పాలిటెక్నిక్ తరగతులు ప్రారంభం

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, మే 17 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాల భవనంలో 2025-2026విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు ప్రారంభించబోతున్నట్లు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారులతో కలిసి డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం జీరో జారీ చేసింది అని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమితో పాటు అధ్యాపక పోస్టులు, కోర్సులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో తాత్కాలికంగా తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగంలో 60 సీట్లు చొప్పున 180 సీట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. 35 రెగ్యులర్ పోస్టులు, 52ఔట్సోర్సింగ్ పోస్టులు మంజూరయ్యాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలో చదివిన విద్యార్థులకు స్థానిక పారిశ్రామిక వాడలోని జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత అచ్చిరెడ్డికి ఎమ్మెల్యే నివాళులు



**డోర్నకల్, మే 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నాయకుడు చింతరెడ్డి అచ్చిరెడ్డి (80) అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ శనివారం మండలంలోని బూర్గుపాడు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు చింతరెడ్డి అనంతరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా దశ దిన సందర్భంగా అచ్చి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ సుమీర్ చంద్ జైన్ మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్, తాళ్లూరి హనుమ, తాళ్లూరి రామయ్య, ఆంగోత్ వెంకన్న, రెడ్డబోయిన సురేష్, వంకాయల పాటి రామారావు, డబ్బా శ్రీను, నందిగామ రామ్ రెడ్డి, నందిగామ గోపిరెడ్డి, నందిగామ వెంకటరెడ్డి ఇస్లావత్ అనిల్ చిట్టూరి రామయ్య చిట్టూరి వెంకట నారాయణ మాజీ వార్డ్ మెంబర్ నజీర్ నల్ల సురేష్ సైదులు సత్యం అజ్మీర రామ్ లాల్ సురేష్ ఇస్లావత్ వెంకన్న భూక్య రవి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# సీసీ రోడ్డుపనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

### రూ.40లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**వరంగల్, మే 17 (నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 62వ డివిజన్ సోమిడి హనుమాన్ గుడి పరిధిలో రూపాయలు 40లక్షలతో అంతర్గత సీసీ రోడ్డులో, సైడ్రాన్ నిర్మాణం కోసం శనివారం శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే. సోమిడి ప్రజలకు బతుకమ్మ ఆడుకునే చెరువు పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు కోరగా వెంటనే అధికారులతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే . ప్రతి ఏటా బతుకమ్మ పండుగ నాడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళ మణులు సంతోష్ కాలమైన వాతావరణంలో బతుకమ్మ ఆడాలంటే చెరువు పునరుద్ధరణ కావలసిన విధులు నిధులు వెంటనే అమలు చేసి వచ్చే బతుకమ్మ నాటికి చెరువు పనులను పూర్తి చేస్తామని తెలియజేశారు. అంతర్గత సిసి రోడ్లు, సైడే నిర్మాణ పనులు పూర్తి నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమిడి నుంచి ఖాజీపేట రోడ్డు అసంపూర్తిగా ఆగిన రోడ్డు పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ధాన్యం లారీలపై అధికారుల రౌడీయిజం

### జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ముస్తఫా అంబేద్కర్



**హైదరాబాద్, మే 17 (నిఘా న్యూస్):** ఐకెపి ధాన్యం తరలింపులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దారిన పోయే లారీలను ఆపి రవాణా చేయాలని బలవంతం చేస్తూ అధికారులు రౌడీయిజం చెలాయిస్తున్నారని జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ముస్తఫా అంబేద్కర్ ఆరోపించారు. శనివారం ఖమ్మంలో కూడా ఇదే తంతు జరిగిందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐకెపి ధాన్యాలు ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన తర్వాత ఆ సరుకు రవాణా చేయడానికి వాహనాలు లారీ యూనియన్ అసోసియేషన్ వద్దకు వెళ్లి మాట్లాడుకోవాలని, అలా కాకుండా డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్లు, కలెక్టర్లు, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు ఒంటెద్దు పోకడ పోతున్నారని అన్నారు. వారికి పోలీసు డిపార్ట్మెంట్ సహకరిస్తున్నారని ఆరోపించారు. దారిలో పోయే వాహనం ఆపి డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేసి వాహన తాళాలు లాక్కొని ఆ వాహనాలు తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్లో సీజ్ చేశామని భయ భ్రాంతులకు గురిచేసి ఐకెపి ధాన్యాలకు ప్రభుత్వ అధికారులు వాడుకుంటున్నారని తెలిపారు. దారిలో పోయే వాహనాలు ఆపి ఐకెపి ధాన్యాలకు పెట్టాలని ఏ చట్టంలో ఉందో చెప్పాలన్నారు. అధికారులు మేము ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది, వాహనదారులకు భయభ్రాంతులకు గురి చేయొచ్చని అనుకుంటే తెలంగాణ హైకోర్టులో లీగల్ గా ప్రొసీడ్ అవ్వవలసి వస్తుందని హెచ్చరించారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి




**మద్దూర్. మే17 (నిఘా న్యూస్):** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా కురేషిలు, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, గోరక్షణ కమిటీ నాయకులతో శనివారం మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ముఖ్యంగా ఖురేషిలు గోవులను వధించరాదని, చిన్నఎద్దులను కొయ్యరాదని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ సర్టిఫైడ్ చేసిన వాటినే వధించాలని లేనీ యెడల అక్రమంగా గోవులను వధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ యువకులు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎవరికి ఎలాంటి సమాచారం ఉన్న అక్రమ రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా దయల్ 100 కాల్ చేసి పోలీసులకు తెలుపాలని అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా నివారణకు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్, ఖురేషిలు, మజీద్ ల ఇమామ్లు, గో రక్షణ కమిటీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల ఎకరాలు మాయం చేసిన బిఆర్ఎస్

- భూభారతి అమలుతో వారి బండారం బట్టబయలు అవుతుంది
- కొండాపూర్‌లో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

**సంగారెడ్డి, మే 17 (నిఘా న్యూస్):** రైతుల భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి చట్టం తేవడం జరిగిందని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ లో భూ భారతి పైలెట్ ప్రాజెక్టు రైతుల అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాల కాలంలో ధరణి చట్టం పేరుతో రైతులను తీవ్రంగా వేధించారన్నారు. ధరణి వల్ల పెదలు తమ భూములపై హక్కులు కోల్పోయినారన్నారు. తెలంగాణ వేలాది మంది రైతులు న్యాయం కోసం పోరాడాల్సి వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ హక్కులను రైతుల కష్టాలను గుర్తించి, భూ భారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ధరణి భూ మోసలా గ్రామాల్లో అవగాహన కలిగించాలని సూచించారు. ధరణి చట్టం చట్టం వల్ల గ్రామాల్లో మహిళలు తమ మంగళసూత్రాలు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం నాలుగు గోడల మధ్య కూర్చున్న ఆ దొరలే ఆ చట్టాన్ని రూపొందించారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో లక్షల ఎకరాలు మాయం చేశారాని పేర్కొన్నారు.వేలాది రైతులు తమ భూములపై హక్కులు కోల్పోయారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధిత రైతులు తమ బాధలను పంచుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో ధరణి చట్టంలో మంగలి రాములు మూడు సంవత్సరాలుగా భూమిని సాగు చేయలేక పోతున్నారని పేర్కొన్నారు. నాయి కోటి, శివ్వమ్మ భూమి సంబంధిత సమస్యలు ఐదు సంవత్సరాలుగా భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరా రాజనరసింహా మాట్లాడుతూ నాడు దున్నే వాడిదే భూమీ అనే నినాదం భూములు ఉద్యమాలు జరిగేవని అన్నారు. భూ హక్కుల కోసం పోరాటం చేసే వారని పేర్కొన్నారు. రాష్టం లో భూ దోపిడీ దారులు పారి పోయారన్నారు. తెలంగాణ రాష్టం రోల్ మాడెల్ చేస్తామని తెలిపారు. అనంతరం టి జి ఐ సిసి చెర్మెన్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ భూముల సమస్యలపై రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూ భారతి చట్టం ద్వారా వారికి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవకతవకల్ని బయటకు రానున్నాయన్నారు. రైతులకుభూ భారతి చట్టం ద్వారా రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది త్వరలో నే 6000 మంది సర్వేయర్లను నియమించనున్నామని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండేలా చెర్యలు ప్రభుత్వం చేపట్టనున్నామని పె ర్కొన్నారు.మొదటి విడతలో 4 జిల్లాల్లో అమలు చేసిన ఈ చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం25 లక్షల మందికి భూ హక్కులు కల్పిస్తాం బిఆర్ఎస్ పార్టీ రియల్ ఎస్టేట్ దోపిడీకి చెక్ పెడిందని తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మా ఇండ్ల నిర్మాణం చేపడతమన్నారు. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా ద్వారా లక్షల మందికి ఆరోగ్య రక్షణ కల్పిస్తాన్నామని తెలిపారు.భూ భారతి అవగాహన సదస్సు సందర్భంగా భూ హక్కుల పరిరక్షణకు ప్రజలు, అధికారులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భూ భారతి చట్టం రైతుల శ్రేయస్సు కోసం తెచ్చిన విప్లవాత్మక చట్టమని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సురేష్ షే ట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జాయింట్ కలెక్టర్ మధురి,ఎస్పీ పరితోష్ పంకజ్ కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహా రెడ్డి వై ప్రభు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి కూతురు పెళ్లికి నగదు సాయం



**రాజేంద్రనగర్ మే 17(నిఘా న్యూస్):** పేదింటి బిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికంగా సహాయం చేస్తూ అండగా ఉంటున్నారు, వట్టినాగులపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి నగష్ కుటుంబం. నార్సింగి మున్సిపల్ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన పోచమ్మ మనుమరాలి వివాహానికి రూ.21, వేలను ఆర్థిక సహాయం అందజేసిన వట్టినాగులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జి. స్వరూప యాదవ్ పేదలకు నిత్యం వస్తు ధన రూపేణా సహాయం చేస్తూ వారికి అండగా ఉంటున్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్



**బెల్లంకొండ, మే17 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ అఫ్రిపున్నిసా బేగం స్వయంగా సిబ్బందితో కలిసి పాల్గొని పర్యావరణాన్ని పరిశుభ్రం చేయాలని,మొక్కలు పెంచి కాలుష్యాన్ని నివారించాలని, మనం ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కార్యాలయంలోని ప్రాంగణంలో ఉన్న మొక్కలను పాదులు తవ్వించి వాటికి నీళ్లు పోశారు. చిత్తు కాగితాలు, కలుపు మొక్కలు తీయించారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.

## కోవెలకుంట్లలో బండలాగుడు పోటీలు



**కొలిమిగుండ్ల, మే 17 (నిఘా న్యూస్):** కోయిలకుంట్ల పట్టణంలోని శ్రీ పాండురంగ స్వామి తిరుణాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బండలాగుడు పోటీలను శనివారం నాడు వైభవంగా నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐవి. ఉగ్రసేనారెడ్డి శనివారం పాల్గొన్నారు. అనంతరం అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ. వి. ఉగ్రసేనారెడ్డి, బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన వృషభ రాజముల యజమానులకు మొదటి బహుమతిని సొంత నిధులతో 60 వేల రూపాయలు నగదును వారికి అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ.వి. ఉగ్రసేనారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు కాట్రెడ్డి మల్లికార్జున్రెడ్డి, పొట్టిపాడు సుబ్బారెడ్డి, బివి సుబ్బారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రైతు సంఘం నాయకులు పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగులను ఆదుకుంటున్న వినీలమ్మ



**కొలిమిగుండ్ల, మే 17 (నిఘా న్యూస్):** కొలిమి గుండ్ల మండలంలోని తుమ్మల పెంట గ్రామానికి చెందిన వికలాంగులు పెన్షన్ పున: పరిశీలన కోసం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్నారో వారికి ఆర్థిక మానసిక ఇబ్బందులను గుర్తించి మానవతా దృక్పథంతో స్పందించి వికలాంగుల కోసం తన సొంత ఖర్చులతో వాహనాలు, భోజన వసతులను కల్పిస్తున్న టిడిపి నాయకుడు తోట అమర్నాథ్ రెడ్డి సతీమణి తోట వినీలమ్మ వికలాంగుల కోసం వాహనాలను ఏర్పాటు చేశారు. వికలాంగులను ఆదుకుంటున్న అందుకు టిడిపి మహిళా నాయకురాలు తోట వినీలమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుంతల మయంగా మారిన చెక్ పోస్ట్ టూ మజీద్పూర్ రోడ్



**మేడ్చల్, మే 17 (నిఘా న్యూస్):** మేడ్చల్ చెక్పోస్ట్ నుండి మజీద్ పుర్ వెళ్లే ప్రధాన రహదారి అక్కడక్కడ రోడ్డు మధ్యలో భారీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతల్లో పడి వాహనాలు చెడిపోవడమే కాకుండా, ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందేమోనని వాహనదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి గుంతలలో నీరు నుండి వాహనాలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహనదారులు తెలుపుతున్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీ దగ్గర ప్రధాన రహదారి వద్ద భారీ గుంతలు ఏర్పడడంతో ప్రతిరోజు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఆర్అండ్‌బి అధికారులు వెంటనే ఈ రోడ్డుకి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కోవాలి

**ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ**

**బెల్లంకొండ, మే 17 (నిఘా న్యూస్):** నియంత పాలనకు స్వస్తి పలికి ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకునేందుకు భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పల్నాడు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ అన్నారు. శనివారం బెల్లంకొండ మండల పరిధిలోని మన్నె సుల్తాన్ పాలెంలోనే సిపిఐ గ్రామ శాఖ మహాసభ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సిపిఐ నాయకులు పొన్నూరి వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేషత్తులకు ధారాధత్వం చేస్తూ జీఎస్టీ తో పాటు రోజురోజుకు నిత్యవసర ధరలు పెంచుతూ ప్రజలపై పెనుభారాన్ని మోపుతున్న మోడీ ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు సిపిఐ నిర్వహించే ప్రజా ఉద్యమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు సభలో పెద్దకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు ప్రజలు ఎదుర్కొనే సమస్యలు అధ్యయనం చేసి ప్రజా ఉద్యమాలను నడిపించేందుకు సిపిఐ కార్యకర్తలు ప్రజలను భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రాంతంలో మౌలికమైన సమస్యల పరిష్కారం కోసం సిపిఐ కార్యకర్తలు సమయస్ఫూర్తితో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనివాసరావు అన్నారు. సభలో సిపిఐ నాయకులు మాజీ సర్పంచి ముత్తయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు ఆనాటి ఉద్యమం నుండి ఏనాటి వరకు ప్రజల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు కార్యక్రమంలో పలువురు పాల్గొని ప్రసంగించారు.



# రేషన్ డీలర్ల సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష

**చంద్రగిరి, మే 17(నిఘా న్యూస్):** చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులను డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారుచంద్రగిరి మండలంలోని రేషన్ డీలర్లతో ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై డిప్యూటీ తాహశీల్దార్ నిర్లక్ష్యం కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరు కాని రేషన్ డీలర్లను మార్చాలని అధికారులను ఆదేశించారు. డీలర్ల చేసే తప్పుల కారణంగా ప్రజలు ప్రభుత్వాన్ని నిందిస్తారని ఎమ్మెల్యే పేర్కన్నరు. గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భంగా కొన్నిచోట్ల మధ్యాహ్నం 2 గంటల సమయంలో రేషన్ కోసం ప్రజలు ఎండలో వేచి ఉండటం గమనించానని చెప్పారు.రేషన్ షాపులో సరుకులు పంపిణీ చేసే సమయాన్ని తెలిపే సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు రేషన్ అందించే విషయంలో రాజీపడేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. ముందుగా సమాచారం ఇచ్చినప్పటికీ సమావేశానికి హాజరు కానివారు తగిన కారణాలు తెలపాలని,లేకుంటే వారి స్థానంలో వేరేవారిని నియమిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు శివరామ సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, చంద్రగిరి మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు గౌస్ బాషా టిడిపి నాయకులు ప్రవీణ్,వినోద్, సివిల్ సప్లైస్ డీటి గంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ రోగికి వెస్కో ట్రస్ట్ ఆర్థిక సాయం

**మల్కాజిగిరి, మే 17 (నిఘా న్యూస్):** క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ రోగికి వెస్కో ట్రస్ట్ రూ.41వేల ఆర్థిక సహాయం అందజేసింది. వివరాలిలా ఉన్నాయి. వినాయక్ నగర్‌కు చెందిన మారోజు సోమరాజు (52) వడ్రంగి. ఆయన గత ఆరు నెలలుగా అడ్వాన్స్ లివర్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ లో వైద్య చికిత్స తీసుకుంటున్నారు. దీని కోసం ఇప్పటి వరకు సుమారుగా ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు చేశారు. అయినా అతని ఆరోగ్యం సహకరించని కారణంగా, కీమో చికిత్స నిలిపివేసి, ప్రస్తుతం ఆయుర్వేద వైద్యంతో కోలుకునే ప్రయత్నం చేస్తున్నారు. బాధితుడు అనారోగ్యం కారణంగా చేస్తున్న వృత్తికి దూరమై, నెలసరి ఆదాయాన్ని కోల్పోయాడు. సోమరాజు ధీన స్థితిని తెలుసుకున్న స్థానిక నాయకులు అతని వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వెస్కో ట్రస్ట్ ను కోరారు. పలువురు దాతల సహకారంతో 41 వేల చెక్కును ఆర్థిక సహాయంగా వెస్కో ట్రస్ట్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వెస్కో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారా వు, స్థానిక నాయకులు బాచుపల్లి రమేష్ చారి,బంగారు మల్లేష్ ఆచారి, అనంతోజు శ్రవణ్ కుమార్, గోపాల్ ముదిరాజ్, బద్దం పరశురాం రెడ్డి, మారోజు సుకుమార్ చారి, గోపాల్ ,సంతోష్ చారి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ ఆదాయం లేక, వైద్య ఖర్చుల నిమిత్తం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సోమరాజుకి సహాయం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.



# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ తహసిల్దార్

**మేడ్చల్, మే 17(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను డిప్యూటీ తహసిల్దార్ జి సునీల్ కుమార్ శనివారం సంబంధిత అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మేడ్చల్ మండలంలో 282 రైతుల నుండి 1268.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. 931.280 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని అన్నారు. రైతులకు సరిపడా గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్ లను ఏర్పాటు చేయవలసిందిగా వ్యవసాయ కేంద్రం అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాల సమాచారాన్ని వెదర్ ఫోర్ క్యాస్ట్ ఆప్ ద్వారా సమాచారాన్ని ఎప్పట కప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిల ద్వారా రైతులకు ముందస్తుగానే తెలియజేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటుచేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, వడ్లు దింపుకొను సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, త్రాగు నీటిని ఏర్పాటు చేయాలని, ధాన్యం కొన్న వెంటనే ఆన్లైన్లో రైతు వివరాలను నమోదు చేయవలసిందిగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.



## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ తోనే సాధ్యం

**మండల కాంగ్రెస్ నాయకులు డబ్బా శ్రీను**



**డోర్నకల్, మే17 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ నాయకత్వంలో డోర్నకల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మండల కాంగ్రెస్ నాయకులు డబ్బా శ్రీను అన్నారు. శనివారం మండలంలోని బూర్గుపాడు గ్రామంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజాసంక్షేమం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ నాయకత్వంలో ప్రతి గ్రామానికి సిసి రోడ్లు సైడ్ డ్రైనేజ్ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, మండలంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలు సమిష్ఠ కృషితో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాలను ప్రజలకు వివరించాలని డబ్బా శ్రీను కోరారు.

## ప్రశంసా పత్రం అందుకున్న సంతోష్

**చట్టాలపై రైతులకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సంతోష్**





**ముస్తాబాద్, మే 17(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కూర సంతోష్ గత ఐదు సంవత్సరాలుగా రైతు న్యాయ సలహాదారుడిగా పనిచేస్తున్నాడు ప్రతి మంగళవారం గురువారం రైతు వేదికలో రైతులందరికీ వివిధ సమస్యలపై అవగాహన కల్పించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది. మండలంలోని వివిధ గ్రామాలలో న్యాయ సేవ సదస్సులను ఏర్పాటు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సులను నిర్వహిస్తూ సేవలందిస్తున్నాడు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు చట్టంపై, కోర్టులపై అవగాహన కల్పించడంతోపాటు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉచిత న్యాయం ఎలా పొందాలి, అంఅనే అంశాలపై అవగాహన కల్పించడంతో ఉత్తమ న్యాయ సలహాదారు డిగా ప్రశంశా పత్రంను జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ, జిల్లా న్యాయ వ్యవసాయ అధికార సంస్థ ప్రధాన కార్యదర్శి రేణుకా జస్వాల్ అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ ను వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, విద్యాభిమానులు తదితరులు అభినందించారు.

## ఏకలవ్య కళాశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల అహ్వానం



**కారేపల్లి, మే 17 (నిఘా న్యూస్):** ఏకలవ్య మోడల్ స్కూల్‌లో ఇంటర్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ కొరకు దర ఖాస్తులు కొరుతున్నట్లు సింగరేణి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలోని 8 ఏకలవ్య స్కూళ్లలో 302 ఖాళీలను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయటం జరుగుతుందన్నారు. సింగరేణి ఏకలవ్య కో ఎడ్యుకేషన్ స్కూల్‌లో ఎంపీసీలో బాలికల విభాగంలో నాల్గు, బైపీసీలో బాలుర విభాగంలో ఐదు, సీఈసీ గ్రూపులో బాలురు 9సీట్లు, బాలిక లకు 15సీట్లు మొత్తం 33సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీ సీట్లకు ఈనెల 24వ తేదివరకు అన్ని ఏకలవ్య స్కూళ్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అన్ని సీట్లు ఎస్టీ అభ్యర్ధులతో నింపటం జరుగుతుందన్నారు. ఎంపిక మెరిట్ ఆధారంగా జరుగు తుందని, కౌన్సిలింగ్ ను ఈనెల 26నవ తేదిన చర్ల ఏకలవ్య స్కూల్‌లో జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల ఎస్టీ విద్యార్థులు జన్మదృవీకరణ, టీసీ, ఎస్ఎస్సీ మెమో, స్టడీ కండక్ట్, కులం, ఆదాయ దృవీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు నకళ్లతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## పార్కుల సుందరీకరణకు ప్రాధాన్యత

**కార్పొరేటర్ శాంతి రెడ్డి**




**అల్వాల్, మే 17 (నిఘా న్యూస్):** అల్వాల్ 134 డివిజన్ పరిధిలోని పార్క్ లను ఆహ్లాదకరంగా తీర్చి దిద్దుతానని స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని రాంనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్క్ అభివృద్ధి పనులను కార్పొరేటర్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్క్ అభివృద్ధి పనులను అతి త్వరగా పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తెస్తానని చెప్పారు. ఇందులో చిన్న పిల్లలకు ఆట పరికరా లు, వాకింగ్ పాత్ నిర్మిస్తా %శ్రీ%మని ఆమె తెలిపారు. హార్టి కల్చర్ వారి సహకారంతో త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ శాంతి రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంత్, డిఈ ప్రశాంతి, ఏఈ వరుణ్ దేవ్, సాజిద్, కాలనీ వాసులు బాల సుబ్రమణ్యం రాజశేఖర్, రాఘవరెడ్డి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్టు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**అంబర్‌పేట, మే17(నిఘా న్యూస్):** ద్విచక్ర వాహనాల దొంగతనాలు, ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న ఓ యువకుడిని అంబర్ పేట పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ హాఫీస్ కథ నం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఫుట్ పాత్‌లపై నివాసముండే షేక్ ఫారూక్(24) ఈనెల 10వ తేదీ రాత్రి చే నంబర్ చౌరస్తాకు సమీపంలోని లోని సిహెచ్ సుధాకర్ రెడ్డికి చెందిన ఇంట్లో చోరీకి యత్నించాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఫారూక్ చోరీకి యత్నించిన అతనికి ఏమి దొరకలేదు. దీంతో అక్కడి నుండి వెళ్లిపోయాడు. 11వ తేదీ ఉదయం ఇంటి యజమాని శ్రీనివాస్ ఇంట్లో లైట్లు వేసి ఉండడానికి గమనించి ఇంట్లోకి వెళ్ళగా.. వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఇది గమనించిన కేర్ టేకర్ శ్రీనివాస్ దొంగతనం జరిగిందని భావించి అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు శనివారం అంబర్ పేట లో అతన్ని అరెస్టు చేసి రెండు బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. గతంలో నాగోల్, డిడి కాలనీలో ఫారూక్ ఆ రెండు బైకులను దొంగిలించినట్లు అంగీకరించాడు. కేసు అంబర్పేట క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాల్వ సుజాతను కలిసిన వంగపల్లి



**ఆలేరు మండలం, మే 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను కలిసి శాలువాతో సత్కరించిన వాసవి ఉపాసకులు ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వంగపల్లి జయసామి మాట్లాడుతూ యాదగిరిగుట్ట వచ్చిన కాల్వను కలిసి వారిని శాలువాతో సత్కరించారు. ఓ మహిళగా రాజకీయాల్లో రాణిస్తూ తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పదవికి వన్నెతెచ్చి విధంగా ముందుకు సాగుతూ ఆర్యవైశ్య సమాజా నికి అభిషేకం సహకారాలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా కాలువ సుజాత నిలిచిందని అభినందించారు.

## హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే బీర్ల పూజలు



**ఆలేరు, మే17 (నిఘా న్యూస్):** రాజపేట మండలం బసంతాపురం గ్రామంలో నిర్వహించిన హనుమాన్ చాలిసా గణపతి పూజా కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలి మహేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజనరేష్ ఏ,ఎంసీ డైరెక్టర్ బాలరాజు గౌడ్ కేదార్ గౌడ్ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కళ్లెం పాండుగౌడ్ కాకాల శ్రీకాంత్ బసవరాజ్ గౌడ్ ఐరన్ నవీన్ కుమార్ టౌన్ అధ్యక్షులు కాకర్ల సుధాకర్ కోలేరు శ్రావణ్ కుమార్ హరిబాబు గాంధాల సిద్ధులు ఇంజశ్రీ రాములు పెంట దామోదర్ వట్టిపల్లి పోచయ్య కళ్లెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, పార్కులను అభివృద్ధి పరచాలని వినతి



**బాలాపూర్, మే 17 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందీహిల్స్ కాలనీలో మిగిలిన యూజీడీ పనులు, రోడ్లు, పార్కులను అభివృద్ధి చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఎడుదొడ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టఫ్ ఐడీసీ ఛైర్మెన్ చల్లా నర్సింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగిలి పోయిన అండర్ డ్రైనేజీ, రోడ్ల పార్కులు మొత్తం అభివృద్ధి పరుచుటకు ఎస్టిమేట్ వేయించి తగిన నిధులు మంజూరూ చేయించి పనులు పూర్తి చేయించాలని కోరగా వెంటనే స్పందిస్తూ సమస్యలు పరిష్కరించే విధంగా కమీషనర్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫేస్ 1 అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి కృష్ణారెడ్డి, మట్ట సత్యనారాయణ గౌడ్, ఫేస్ 2 అధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, రవిందర్ నాయక్, సురేష్, మిడిల్ కాలనీ ఫౌండర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పుష్కరాల్లో పుణ్యస్నానమాచరించిన రాష్ట్ర మంత్రి తుమ్మల,

### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం, మే 17(నిఘా న్యూస్):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఆ ప్రాంతానికి వెళ్లి సరస్వతి నదికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ పుణ్యస్నానం ఆచరించారు. ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్ లో బయలుదేరి వచ్చారు.

# ఏకగ్రీవంగా సీఎస్కే విల్లాస్ నూతన కార్యవర్గం

**అధ్యక్షునిగా బంటారం మహేష్ గౌడ్**

- **ఉపాధ్యక్షులుగా ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, బి శ్రీకాంత్ రెడ్డి, మ్యాన అరుణ, కే భాగ్యలక్ష్మి**
- **ప్రధాన కార్యదర్శిగా బిఎల్ వి ప్రసన్నకుమార్**



**షాద్‌నగర్, మే 17(నిఘా న్యూస్):** సీఎస్కే విల్లాస్ కు సంబంధించి గత ఎలక్షన్లలో మూడు ప్యానెల్ లు పోటీ చేయగా గెలిచిన అభ్యర్థుల పదవీకాలం 18ఏప్రిల్ 2025తో పూర్తి కావడంతో తిరిగి ఎలక్షన్లు జరపాల్సిన సమయం ఆసన్నం కావడంతో, అనుకూల, ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, వ్యక్తుల మధ్య వివాదాలు, విభేదాలు రాకుండా ఉండాలనే సదుద్దేశంతో, కాలనీ అభివృద్ధే ధ్యేయంగా, రెండు ప్యానల్ లకు సంబంధించిన వ్యక్తులు, మూడో ప్యానెల్ సంబంధించిన కొంతమంది పెద్ద మనుషులు, కొంత మంది కాలనీకి సంబంధించిన వ్యక్తుల విపరీత ధోరణికి విరుద్ధంగా ఎన్నికలను బహిష్కరించి అభ్యర్థుల ఎంపికను ఏకగ్రీవం చేశారు. ఈ సందర్భంగా కాలనీ గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య, సలహాదారుల కమిటీ సభ్యులైన హరి భూషణ్ పటేల్, దాస చంద్రశేఖర్, గంజి మనోహర్, డి. వెంకటయ్య యాదవ్, దిడ్డి గోపాల్ నారాయణ, నాగిళ్ళ కుమార్, నాగిళ్ల ప్రభాకర్, డాక్టర్ శివానంద్, డాక్టర్ చందులాల్ రాథోడ్ లు నూతన కమిటీ తీర్మానం ప్రతిపాదన చేసి నూతన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిలో సీఎస్కే విల్లాస్ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, బి శ్రీకాంత్ రెడ్డి, మ్యాన అరుణ, కే భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా బీఎల్వి ప్రసన్నకుమార్, కోశాధికారిగా మ్యాన బాలకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పర్వతాపురం బిక్షపతి, ఎక్ బోటే దత్తాత్రేయ, నాగిళ్ల కిషోర్, ప్రశాంత్, రాఘవేందర్ రెడ్డి, డి సునీత, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ మహేష్, ఇ. నరేందర్, రవి వర్మ, కె నరేందర్, పి లక్ష్మి, విజయలక్ష్మి రామ సుబ్బారావు, సుభాషిని, వినయ్, వేముల సందీప్ గౌడ్, జ్ఞానేశ్వర్, పరంధాములు గౌడ్, మురళీకృష్ణ, సింగారం నరేష్, ఏ రాజు, న్యాయ సలహాదారులుగా మణికొండ విజయ్ కుమార్, ఇంజమూరి నర్సింలు, జమాల్పూర్ హరికిషన్, హరీష్ కనికే, మీడియా ఇన్చార్జిలుగా బంటారం రాఘవేంద్ర గౌడ్, పోలేపల్లి సందీప్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలు ఏకగ్రీవం జరిగినందుకు, నూతన అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక సాఫీగా జరిగినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి కాలనీ వాసులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య మాట్లాడుతూ ఎన్నికలు ఏకగ్రీవం కావడం చాలా సంతోషంగా ఉందని, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీలకతీతంగా ఏర్పాటైన నూతన కమిటీ సీఎస్కే విల్లా సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం పాటుపడాలని, అన్ని సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు దిశగా పూర్తి ప్రయత్నం చేయాలని, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అందరినీ కలుపుకొని పోవాలని, ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని, అందరూ కలిసికట్టు నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని, అభివృద్ధి కార్యక్రమాల కోసం కమిటీ నడుం బిగించి ముందుకు నడవాలని కమిటీ సభ్యులను కోరుతూ, ఎన్నికలు ఏకగ్రీవం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నూతన అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సీఎస్కే విల్లాస్ అధ్యక్షుడు బంటారం మహేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను ఉంచినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, కాలనీలో అందరినీ కలుపుకొని పోయి, ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి నిరంతరం కాలనీ అభివృద్ధి కోసమే పాటుపడతానని, కాలనీ అభివృద్ధి కు తాను ముందుండి పాటుపడతానని, ఎలాంటి పక్షపాత ధోరణికి తావివ్వకుండా, పార్టీల కతీతంగా ప్రతి ఒక్కరి నిర్ణయమే తన నిర్ణయంగా భావిస్తానని, అందరి ఆకాంక్షల మేరకే కాలనీ అభ్యున్నతికై పూర్తిగా పాటుపడి సహాయ సహకారాలు అందించి, అందరి మన్ననలు పొందే విధంగా పనిచేస్తానని ఎన్నికలను ఏకగ్రీవం చేసినందుకు కమిటీ సభ్యులకు, అడ్వైజర్ కమిటీకి, ముఖ్యంగా కాలనీవాసులకు, విల్లాల యజమానులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సైనికులకు మద్దతుగా చంద్రగిరిలో తిరంగా ర్యాలీ

**పాక్‌పై పోరాటంలో అమరులైన వీర జవాన్లకు ఎమ్మెల్యే నివాళులు**






**చంద్రగిరి, మే 17(నిఘా న్యూస్):** భారత దేశ రక్షణ కోసం సైనికులు, వీర జవాన్లు చేస్తున్న పోరాటం అమోఘం, అద్భుతమని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. శనివారం చంద్రగిరిలో అపారమైన దేశభక్తి, భారత సైన్యానికి సంఘీభావం తెలియజేస్తూ భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ భారీ ర్యాలీకి టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, మాజీ సైనికులు, ముస్లిం మైనార్టీలు, సామాజిక కార్యకర్తలు, వస్త్ర వ్యాపారుల సంఘాలు, పారిశ్రామికవేత్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని పాకిస్తాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన వీర జవాన్లకు ఎమ్మెల్యే పులివర్తి నాని, కూటమి పార్టీల నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. చంద్రగిరి నాగాలమ్మ గుడి వద్ద నుండి టవర్ క్లాక్ వరకు త్రివిధ దళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ, భారీ జాతీయ జెండాను ఊరేగింపుగా తీసుకెళ్తూ, ప్రతి ఒక్కరు జాతీయ జెండాలను సగర్వంగా ఊపుతూ “జై జవాన్, భారత్ మాతా కీ జై, జై హింద్” అంటూ నినాదాలు చేస్తూ భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని మట్టుబెట్టిన ఆపరేషన్ సింధూర్ దేశాన్ని రక్షించడంలో భారత సైనిక ధైర్యసాహసాలు, 1.4 బిలియన్ల ప్రజల భద్రతకు భరోసా ఇస్తూ భారత సైనికులు తమ కుటుంబాలకు దూరంగా సరిహద్దుల్లో తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆయన ఉద్ఘాటించారు.

ఈ ర్యాలీ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకల తిరుమలరెడ్డి, ఏ ఈశ్వర్ రెడ్డి, బెల్లంకొండ మురళి, కొట్టే శివకుమార్, వి.సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా, బడి సుధా యాదవ్, కురకాల్వ సుధాకర్, సక్కూరి ధనుంజయ రెడ్డి, కన్నయ్య నాయుడు, ఏజిపల్లి బాలకృష్ణ, పాకాల జడ్పిటిసి పద్మజా రెడ్డి, జనసేన నాయకుడు తపసి మురళి రెడ్డి, బి విజయ్ కుమార్ రెడ్డి, ఆకా దేవరాజులు ముద్దు కృష్ణ రెడ్డి, కే గిరిధర్ రెడ్డి, టి మధుసూదన్ రెడ్డి, సింగు సుధా, హేమావతి, విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సర కొనుగోలు కేంద్రాలను తనికి చేసిన అధికారులు



**శామీర్‌పేట, మే 17 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ అదనపు జిల్లా కలెక్టర్ హరిప్రియ పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఓ.సుగుణ బాయి, ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డి, డి ఎస్ సి శ్రీనివాస్ రెడ్డి, డిసిఓ వెంకట్ రెడ్డి సంబందిత అధికారులతో కలిసి ఏదులాబాద్, మాదారం కీసర కొనుగోలు కేంద్రాలను తనికి చేయడం జరిగింది. కొనుగోలు కేంద్రాలను సందర్శించిన దాన్యం రవాణా వివరములు ఇప్పటివరకు మేడ్చల్ జిల్లాలో 951మంది రైతులనుండి 5056.560 టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. దానికి గాను 4260.760 టన్నుల ధాన్యం ఇప్పటికే రైస్ మిల్లులకి తరలించడం జరిగింది. దానికి గాను జిల్లాలో కొనుగోలు చేసిన ధన్యనాన్ని 48 గంటలలోపు డబ్బులు జమచేయడం జరుగుతుంది. ఓ పి ఎం ఎస్ లో 360 మంది రైతుల వివరములు నమోదు కాగా 335 మంది రైతులకి ఆన్ లైన్ ద్వారా డబ్బులు వారి ఖాతాలో జమచేయడం జరిగింది. కొనుగోలు కేంద్రం లలో ఇప్పటివరకు 225100 గోనెపంచులు సరఫరా చేయడం జరిగింది అందులో 126414 గోనెసంచులు వినియోగించుకోవడం జరిగింది మిగిలిన 98686 గోనెపంచులు కొనుగోలు కేంద్రంలో వున్నవి. అదనపు జిల్లా కలెక్టర్ రైతులకు జాగ్రత్తలు సూచనలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా రైతులు తేమ తాలు మట్టిపెద్దలు లేని నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి రైతులను కోరడమైనది. ఈ విషయంలో రైతులను జగ్రుత పరచావలసిందిగా సంబందిత ఏ ఈ ఓ లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన తేమ శాత్రం 17% లోపు ఉన్న ధాన్యం ని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుంది. తద్వారా రైతులు తగుజాగ్రత్తలు ముందస్తుగ తీసుకోని తమ ధాన్యాన్ని తడవకుండా కాపాడుకావలెను. పాడి కాంట్రాక్టర్ కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్‌కి రవాణా చేయడం కోసం అదనపు వాహనాలకై ఆర్‌టిఓ అధికారిని సంప్రదించి తగినన్ని వాహనాలను సమకూర్చుకొని ధాన్యం రవాణా చేయవలసిందిగా పాడి కాంట్రాక్టర్ ఆదేశాలు జారీచేయడం జరిగింది. ప్రతి రోజు 400 టన్నుల ధాన్యం రైస్ మిల్లులకి రవాణా చేయడం జరుగుతుంది. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్ లను తగు మొత్తంలో ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు.

# శ్రీవాణి ట్రస్ట్ నిర్వహణపై టీటీడీ ఈవో సమీక్ష



**తిరుమల, మే 17(నిఘా న్యూస్):** శ్రీవాణి ట్రస్ట్‌లో ప్రస్తుతం ఉన్న నిబంధనలను పునః సమీక్షించుకుని మరింత మెరుగ్గా, సులభతరంగా, పారదర్శకంగా ఉండేలా తయారు చేయాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో శనివారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని మరింత విస్తృతంగా జనబాహుళ్యంలోకి తీసుకెళ్లేందుకు ఆలయాల నిర్మాణాలు పునాదుల్లాంటివని ఆయన మాట్లాడారు. ఆలయాల నిర్మాణాలతో దైవచింతన, ఆధ్యాత్మికత, సేవా భావం సమభావంతో మానవ సంబంధాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే సమరసత సేవా ఫౌండేషన్, దేవాదాయ శాఖ సౌజన్యంతో నిర్మితమవుతున్న ఆలయాల ప్రస్తుత స్థితి, జీర్ణోద్ధరణ పనులు ఏ దశలో ఉన్నాయో నివేదిక తయారు చేయాలన్నారు. పూర్తి అయిన ఆలయాలకు ధూపదీప నైవేద్యాలు, నిర్వహణ అందించేలా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. ఆలయాల నిర్మాణం జరుగుతున్నపుడు, పూర్తయిన తరువాత ఆలయ నిర్వహణను టిటిడి తరచూ తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిరాదరణకు గురైన ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల నిర్వహణకు పక్కాగా ప్రణాళికలు, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకోసం ప్రత్యేకంగా యంత్రాంగాన్ని రూపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం,చీఫ్ ఇంజనీర్ టి.వి. సత్యనారాయణ, ఎఫ్ఏసిఏవో ఓ. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


## క్రోసూరులో వ్యవసాయ మార్కెట్ లో మహానాడు



**బెల్లంకొండ, మే 17 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరుగబోయే నియోజకవర్గంలోని క్రోసూరులో వ్యవసాయ మార్కెట్ యార్డులో మహానాడు కార్యక్రమానికి అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం తెదేపా కార్యకర్తలకు నాయకులకు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లమేకల లక్ష్మి నారాయణ తెదేపా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పి.ఎస్.కే మస్తాన్ షరీఫ్ గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తపోటుకు గురి కాకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ




**వికారాబాద్, మే 17 (నిఘా న్యూస్):** ఆధునిక యుగంలో మనిషి ఒత్తిడికి గురై అధిక రక్త పోటుతో తో పాటు, తదితర అనారోగ్యాలకు గురి అవుతున్నాడని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవడమే శ్రేయస్కరమని హితవు పలికారు. జాతీయ రక్తపోటు దినోత్సవంను పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పరిధిలోని సిద్ధలూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య నియమావళిలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు 30 నిమిషాలు తగ్గకుండా వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. ధూమపానం చేసేవారు ధూమపానాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్ రెడ్డి, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి.శీనివాసులు, ఎన్.సి.డి రేణు కుమార్, జయలక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి హెూమ్స్ కాలనీ డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



**బాలాపూర్, మే 17 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని సాయి హెూమ్స్ కాలనీలో డ్రైనేజీ, వర్షపు నీటి సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి కార్పొరేషన్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో తీవ్రమైన డ్రైనేజీ, వర్షపు నీటి సమస్య ఉందని బాలాపూర్ నుండి వచ్చే డ్రైనేజీ, వర్షపు నీరు ఇళ్లల్లో చేరుకొని ఆహార పదార్థాలు ,ఇతర వస్తువులు తడిసి పోయి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయితే పైనుండి వచ్చే డ్రైనేజీ, వర్షపు నీటి సమస్య పరిష్కారం కొరకు ఇనుప జాలి మ్యాన్ హెూల్ లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామిడి శేఖర్ రెడ్డి, పి సుధాకర్, పి నారాయణ, రామిడి మహేందర్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## తుల్జారాంభాగ్ భూమి కాపాడిన అధికారులు



**రాజేంద్రనగర్, మే 17(నిఘా న్యూస్):** గండిపేట మండలం మణికొండ మున్సిపల్ అల్కాపురి పరిధిలోని నెక్నాపూర్ సర్వే నంబర్, 112, 116,125లో గల శ్రీగణేష్ తుల్జారాంబాగ్ దేవాలయానికి సంబంధించిన స్థలంలో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణం చేపట్టారు. దేవాలయానికి సంబంధించిన 15 కోట్ల విలువ చేసే స్థలాన్ని వ్యక్తి కబ్జా చేసి అక్రమ నిర్మాణానికి తెర లేపాడు. దీంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న అధికారులు. పనులను నిలిపివేసి సీజ్ చేశారు. అధికారులు మాట్లాడుతూ దేవాలయానికి సంబంధించిన స్థలంలో ఎవరైనా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులను పెట్టించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. గండిపేట్ రెవిన్యూ, మణికొండ మున్సిపల్, ఎండోమెంట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.

## కోర్టు పరిధిలోని స్థలంలో భవన నిర్మాణం



**రాజేంద్రనగర్, మే 17(నిఘా న్యూస్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ సర్వేనెంబర్ 42/3లో ఉన్న స్థల వివాద్ధం కోర్టు పరిధిలో ఉందని, దీనిలో అక్రమంగా భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని తక్షణమే చర్యలు తీసుకుని తమకి న్యాయం చేయాలనీ ఈదమ్మ గారి చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు జాగీర్ కార్యాలయంలో ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.సర్వే నంబర్,42/3 లో ఉన్న స్థలంపై కోర్టులో కేసు నడుస్తుందన్నారు. దీనిపై గత మార్చి నెలలో రెండు సార్లు ఫిర్యాదు చేసానని అన్నారు. స్పందించిన అధికారులు నోటీసులను జారీ చేశారని,కానీ పటిష్ట చర్యలు తీసుకోక పోవడంతో సదరు వ్యక్తి భవన నిర్మాణ పనులను జరిపిస్తున్నాడని అన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం పేడ చెవిన పెడుతున్నాడని అన్నారు. తక్షణమే పటిష్ట చర్యలు తీసుకుని అక్రమ భవన నిర్మాణ పనులను అడ్డుకుని తమకు న్యాయం చేయాలనీ జాగీర్ అధికారులను కోరారు.

## పిడుగుపాటుకు ఇద్దరు బాలుర మృతి

### శోక సంద్రంలో కుటుంబ సభ్యులు



**తూప్రాన్, మే 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి పడాలపల్లిలో శనివారం మధ్యాహ్న సమయంలో గాలి దుమారం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షంలో పిడుగు పాటుకు ప్రసాద్ (15) యశ్వంత్ (13) ఇద్దరు బాలురు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యాహ్న సమయంలో తోటి పిల్లలతో కలిసి మామిడి చెట్టు కింద క్రికెట్ ఆడుకుంటుండగా అకస్మాత్తుగా ఉరుములతో కూడిన వర్షం పడింది, దీంతో పాటు భారీ శబ్దంతో మామిడి చెట్టు పైన పిడుగు పడింది. దీంతో ఇద్దరు బాలురు మృతి చెందారు. ఒక బాలుడిని అపస్మారక స్థితిలో ఉండగా గమనించిన స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి ప్రాంగణంలో కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి వీరితో పాటు పడాలపల్లి వాసులు ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటనను చూసి సోకసంద్రంలో మునిగిపోయారు. పూర్తి వివరాలు సేకరించి క్రమంలో పడాలపల్లి ఘటన స్థలాన్నికి పోలీసులు చేరుకున్నారు. బాలురలను కోల్పోయిన కుటుంబీకులను మాజీ ఎఫ్ డి సి చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

## ప్రజలు సంతోషంగా ఉంటే...

# బిఆర్ఎస్ నేతలకు కడుపు మంట

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయని వారు స్థానిక ఎన్నికలపై మాట్లాడటం హాస్యాస్పదం
- బడంగ్పేట్ కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి



**బాలాపూర్, మే17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు పొందుతుంటే కడుపుమంటతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై అక్కసు వెళ్లగక్కుతున్నారని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ గడ్డి అన్నారం సభ్యుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్, సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బీఎంసీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలని లేదంటే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఇప్పుడు ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉండే నాయకులని, వారికి కబ్జాలు తప్ప పార్టీ సిద్ధాంతాలు, ప్రజల కష్టాలు అవసరం లేవని విమర్శించారు. వీరివల్ల నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, డా.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు పావలా వడ్డీ, వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీలు, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత కరెంట్ వంటి ఎన్నో ప్రజాకర్షక పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయని అన్నారు. ఎన్నికలల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికలకు 15ముందు నియోజక వర్గానికి వచ్చి 70వేలపై చిలుకు ఓట్లు సాధించిన కెఎల్ఆర్ ఒక్క నెల ముందు వచ్చి ప్రచారం నిర్వహిస్తే సబితా ఇంద్రారెడ్డి భవిష్యత్తు ఏమయ్యేదో ఊహించుకోవాలని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు లబ్ధిదారుల చెక్కులు అందిస్తే తప్పేముందని అన్నారు. తాను ఎమ్మెల్యే కాకపోయినా మంత్రుల కంటే ఎక్కువ నిధులు నియోజక వర్గానికి తెచ్చి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. లీడ్ ఇండియా సంస్థ నుండి వేల మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చి వారికి మంచి భవిష్యత్తును ఇస్తున్నారని, బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా దోచుకోవడం చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, సన్న వడ్లకు బోనస్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, సంక్షేమ పథకాలను పేదలు పొందుతుంటే టిఆర్ఎస్ నాయకులకు తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. గతంలో సర్పంచ్, కౌన్సిలర్గా, కార్పొరేటర్గా ఉండి ఎన్ని అక్రమ లేఔట్లు చేశారో కార్పొరేషన్ ప్రజలకు అందరికీ తెలుసని అన్నారు. ఇటీవల కార్పొరేషన్లో చెరువుల దగ్గర జరిగిన అక్రమాల గురించి ఆధారాలతో బహిర్గతం చేస్తే, వారు చేసిన అవినీతి గురించి ప్రసావించకుండా చిల్లర వ్యాఖ్యలు చేయడం సబబు కాదని అన్నారు. వారు చేసిన కబ్జాలు, అక్రమ వసూళ్లను ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ కోరుకుంటున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఎంపీ ఎలక్షన్లలో సున్నా సీట్లు వచ్చినా,ఎమ్మెల్సీ ఎలక్షన్లలో పోటీ చేయకపోయినా స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడటం హాస్యస్పదమని, 130ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడం పెద్ద విషయం కాదని అన్నారు. పదవులు పోయాక బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, బాల్ నింగిని జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ క్యారేగారి శ్రీధర్, గట్టు బాలకృష్ణ, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యంతో దళారుల పాలవుతున్న ధాన్యం

### కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్



ముస్తాబాద్, మే 17 (నిఘా న్యూస్): ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వలన దాదాపు 40 శాతం వరి ధాన్యాన్ని దళారులు కొనుగోలు చేశారని మళ్ళీ దళారీ వ్యవస్థను ప్రభుత్వం ప్రోత్సహించి రైతులకు అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన నాటి నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశారో,ఎన్ని క్వింటాళ్ల ధాన్యానికి రైతులకు డబ్బులు చెల్లించారో అధికారికంగా చెప్పడం లేదన్నారు. రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ మూడు నాలుగు రోజులల్లో కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు చెల్లించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు.ప్రతిరోజు సాయంత్రం కాగానే కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడుస్తూ ఎండుతూ ఒక పక్క మొలకలు వస్తూ రైతులు నష్టపోతున్న పరిస్థితి ఉందని, తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రతిగింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వరిధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పరిస్థితి ఇలానే ఉందన్నారు. వడ్ల కొనుగోలు బాధ్యతలు మహిళా సంఘాలకు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని సమస్యలు వచ్చిన దగ్గర ఎక్కడ కూడా ప్రభుత్వ పెద్దలు గాని కాంగ్రెస్ నాయకులు గాని వారికి అండగా లేరని, ఎవ్వరూ ముందుకు వచ్చి మాట్లాడే పరిస్థితిలేదన్నారు. పైగా కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులను బెదిరింపులకు గురి చేస్తున్నారని మహిళలు బాధతో ఆవేదన చెందుతున్నారని తెలిపారు. మరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అధికారిక లెక్కలు చెప్పాలని లేని పక్షంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే అన్వర్, యండి. జహంగీర్ నాయకులు కోడె శ్రీనివాస్, పల్లె సత్యం, కంచం నర్సింలు, శేఖర్ చారి,మొలిగె మహేందర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9కి వాయిదా పడ్డ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**మేడ్చల్, మే 17(నిఘా న్యూస్):** ఈ నెల మే 20న జరగాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా పడిందని సీఐటీయూ మేడ్చల్ మండల కన్వీనర్ ఎంపి.నరేష్ తెలిపారు. దేశంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని న్యూఢిల్లీలో గురువారం జరిగిన కేంద్ర కార్మిక సంఘాల నేతల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో26 మంది అమాయకులను బలిగొన్న దారుణ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ దాడి అనంతరం దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మే 20న జరగాల్సిన సమ్మెను జూలై 9కి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, జమ్మూ కాశ్మీర్తో పాటు దేశవ్యాప్తంగా శ్రామిక ప్రజలు సమిష్టిగా స్పందించాలని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శ్రామికుల ఐక్యతను ప్రతిబింబించేలా జూలై 9న సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. దేశంలో నెలకొన్న సంక్షోభ సమయంలో కూడ కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్ల అమలును బలవంతంగా కొనసాగిస్తున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉందని విమర్శించారు. ఇది కార్మికులు, రైతులు, సాధారణ ప్రజల హక్కులకు వ్యతిరేకంగా ఉందన్నారు. జూలై 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడానికి కార్మికులు, పరిశ్రమల యజమానులు, బాధ్యతాయుత అధికారులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో సమ్మె ఉద్దేశ్యం, లక్ష్యాలపై చైతన్యం పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

## బోరేగామ్‌లో అరెస్టులో భయంతో గ్రామాలు ఖాళీ



**లోకేశ్వరం, మే 17 (నిఘా న్యూస్):** ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో సోమవారం జరిగిన ఘటన నేపథ్యంలో పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కేసులు నమోదు చేశారు.దీంతో గ్రామంలో ప్రస్తుతం అరెస్టు భయం నెలకొనడంతో కొంతమంది ఇల్లు విడిచి వేరే గ్రామాల్లో బందువుల ఇంటికి వెళున్నారు. గత ఐదురోజుల క్రితం గ్రామంలో బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో ఇరు గ్రూపులు రాళ్లదాడికి పాల్పడడంతో ఉద్రిక్తత దారితీసింది. దీంతో శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల,బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనపై ఇప్పటికే ముధోల్, పోలీస్ స్టేషన్లో గ్రామస్తులపై వేర్వేరు కేసులు నమోదు అయ్యాయి.ఇప్పటికే ఐదుగురు ముఖ్య వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన విషయం తెలిసిందే.ఈ కేసుల్లో ప్రమేయం ఉన్న వారిని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు.సంఘటన జరిగిన రోజు తీసిన వీడియో ఆధారంగా పోలిసులు విచారణ ప్రారంభించారు. ఈ ఘటనను జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకున్నారు.సంఘటన జరిగిన రోజు ఎస్పి చాకచక్యంగా వ్యవహరించి భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి గొడవను సద్దుమణిగించారు.ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై సంజువ్‌లు ఈ కేసులపై విచారణ ప్రారంభించారు. ఈ గొడవలకు కారణమైన వారిని, అనుమానితులను అదుపులోకి తీసుకొని వీడియో ఆధారంగా విచారిస్తున్నారు. ప్రమేయం లేని వారిని వదిలి పెడుతున్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని వీడియో ఆధారంగా గుర్తించి నిందితులను అరెస్టు చేసి,నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో గ్రామంలో అరెస్ట్ ల భయం నెలకొనడంతో చాలామంది గ్రామం నుండి ఇతర గ్రామాలకు,తమ బంధువుల ఇంట్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఎక్కడ చూసిన పలు ఇండ్లు తాళాలు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లోని ప్రధాన రోడ్లపై కూడా జనసంచారం శనివారం నామమాత్రంగా కనిపించింది. గొడవల్లో ప్రమేయం ఉన్న వారిని మాత్రమే అరెస్ట్ చేస్తామని పోలీసులు ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామంలో మాత్రం కేసుల భయంతో పలువురు ఇండ్లు విడిచిపోతున్నరు. ఈ ఘటన చాలా సున్నితమైనది కావడంతో జిల్లా ఎస్పీ శాంతిభద్రతలను కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.ఇందులో భాగంగా గ్రామంలో గత ఐదు రోజులుగా పోలీస్ పికెటింగ్ లు,ప్రత్యేక బందోబస్తు, పెట్రోలింగ్ సైతం పోలిసులు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతలను ఉల్లంఘించిన వారు ఎంతటివారైనా వదిలి పెట్టేది లేదని పోలీసులు హెచ్చరించారు.

# 12,500 కోట్లతో... సౌర జలవికాసం

- గిరిజనులపై రూపాయి భారాన్ని మోపకుండా పథకం అమలు
- విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగినా సరఫరాలో లోపం లేకుండా చేశాం
- గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా అడవులు నష్టపోకుండా చర్యలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**కొత్తగూడెం, మే 17(నిఘా న్యూస్):** గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జలవికాసాన్ని ప్రారంభిస్తున్నామని,గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు.అనంతరం ఐ డి ఓ సి లో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశామన్నారు. ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చిందే కాంగ్రెస్ అని కేసీఆర్ తెచ్చింది లేదు,ఇచ్చింది లేదని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూసేకరణ చేస్తామని, కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టిన వృధా అవుతాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోందని, గోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి ఈ దేశంలో ఏ రాష్ట్రానికి లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన కొత్తగూడెం జిల్లాలో పలు విద్యుత్ సబ్స్టేషన్లకు, పాల్వంచలో హై లెవెల్ బ్రిడ్జి పనులకి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో సాఫ్ట్వేర్, ఫార్మా, విద్యుత్, హెల్త్, హౌసింగ్ వంటి పరిశ్రమలతో పాటు సంక్షేమ పథకాలతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. పదేళ్లు ప్రజల సొమ్ము దుబారా చేసి ఇంట్లో పడుకున్న వారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, వారందరికీ అభివృద్ధి తోనే సమాధానం చెబుతామని డిప్యూటీ సీఎం అన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవిని కాపాడుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువస్తున్నామని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అలాగే కృష్ణా పరివాహక ప్రాంతంలోని గిరిజనులకు ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఆదాయం వచ్చేలా ఇందిరా గిరి జిల్లా వికాసం పథకాన్ని రూపొందించాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే బోర్లు వేయించి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించి, డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటుచేసి ఉద్యాన శాఖ ద్వారా అవకాడో, వెదురు వంటి పంటలు సాగు చేయిస్తాం అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఈ పథకాన్ని ప్రారంభించబోతున్నామని, గిరిజనులపై ఒక్క రూపాయి భారం పడకుండా 12,500కోట్లు ఖర్చు చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 2023 -24లో రాష్ట్రంలో 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా గత పాలకులు అది కూడా సక్రమంగా చేయలేక పోయారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఈ మార్చిలో 17,162 మెగావాట్ల డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఈ విద్యుత్ డిమాండ్ ఏర్పడలేదు అన్నారు. థర్మల్ పవర్ తో పాటు హోస్టల్లో అందుబాటులో ఉన్న సోలార్, హైడల్, విండ్ పవర్ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోతుందని తెలిపారు.


ఏకా దశకర్మ



కీ॥శే॥ బండారి రాజిరెడ్డి గారు
మాజీ మున్సిపల్ చైర్మన్ కాప్రా
మాజీ ఎమ్మెల్యే ఉప్పల్ నియోజకవర్గం, టి.టి.డి మాజీ మెంబర్
జననం : 1947 మరణం : 08-05-2025
చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయతంగా పలకరిస్తూ, మంచికి మారు పేరుగా నిలిచి అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించి, భగవంతున్ని సన్నిధికి చేరిననూ మీ మధుర జ్ఞాపకాలు మా హృదయాలలో పదిలం, మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... శోకతప్తహృదయాలతో....
భార్య : బండారి వరమ్మ
కుమారులు - కోడళ్ళు : బండారి జగదీశ్వర్ రెడ్డి - రజీత, బండారి జగన్ మోహన్ రెడ్డి - కీర్తి
మనుమళ్ళు : ఆర్యన్ రెడ్డి, మాన్య, స్వాష
కూతుళ్ళు - అల్లుళ్ళు : జక్కుల వసంత - ఐల రెడ్డి, సి.హెచ్. వనిత రాణి - కీ॥శే॥ వెంకట నర్సింహ రెడ్డి
మనుమళ్ళు : తరుణ్ రెడ్డి, తనయ్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, నిశిత్ రెడ్డి
తల్లి - తండ్రి : కీ॥శే॥ శ్రీ బండారి జంగారెడ్డి - కీ॥శే॥ లక్ష్మమ్మ
తమ్ముళ్ళు : బండారి నర్సింహా రెడ్డి, కీ॥శే॥ బండారి బుచ్చిరెడ్డి
బండారి నీలం రెడ్డి, బండారి వెంకట్ రెడ్డి
బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు
చెల్లెళ్ళు - బావలు : ఎం. భారతి - కీ॥శే॥ మాదిరెడ్డి బాల్ రెడ్డి, ఎస్. సుశీల - లక్ష్మా రెడ్డి, ఎస్. అనురాధ - లక్ష్మీనారాయణ రెడ్డి
SLMI INFRA PROJECTS PVT. LTD. Above ICICI Bank, Begumpet
జగదీశ్వర్‌రెడ్డి మెటల్ ఇండస్ట్రీస్, ECIL 'X' రోడ్స్, కుషాయిగూడ, కాప్రా సర్కిల్
ARYAN CONSTRUCTIONS ECIL 'X' Roads
VAISHNAVI & VANSHIKA INDUSTRIES
కార్యస్థలం & తేది : 18-05-2025 (ఆదివారం), బండారి వ్యవసాయ క్షేత్రం, చీర్యాల గ్రా॥ కీసర మం॥లో దశదినకర్మ జరుపబడును.


Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com